www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా...

శనివారం 23 - 8 - 2025 | సంపుటి : 1 | సంచిక : 47 | పేజీలు : 12 | వెల : 5/- | తెలంగాణ/ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD



## ప్రతి మండలానికి అంబులెన్స్


2లో...

- గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్లిప్త ప్రణాళికలతో వెళ్తోంది
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం
- దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం
- 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క...

# ఇకపై క్రిమినల్ నేతలకు అవకాశం ఇవ్వబోం

## 50 గంటల అరెస్ట్‌తో ఉద్యోగాలే పోతున్నాయి

- పీఎం, సీఎంలు దిగిపోకుండా ఎలా ఉంటారు
- ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారు
- అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారు
- అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం..?
- ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారు - ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారు



2లో...



## కేసీఆర్‌తో పార్టీ నేతల భేటీ.. కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ

విశ్వంభర, గజ్వేల్: కాళేశ్వరం ఆనకట్టల్లో లోపాలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక విష యంలో ఎలా ముందుకెళ్లాలన్న అంశంపై భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ పార్టీ నేతలతో సమావేశమ య్యారు. కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లపై విచారణను హైకోర్టు ఐదు వారాలకు వాయిదా వేసింది.
దీంతో తదుపరి ఏం చేయాలన్న విషయమై కేసీఆర్ దృష్టి సారించారు. హైకోర్టులో విచారణ ముగిసిన అనంతరం హరీశ్‌రావు ఎర్రవెల్లి వెళ్లారు. కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి, వినోద్ కుమార్, దామోదర్ రావు తదితరులతో పార్టీ అధినేత సమావేశమయ్యారు.

## బెంగాల్ జైళ్లలో ఏఐ..

- కరడుగట్టిన ఖైదీలపై నిఘా నిఘా కోసం ఏఐ ఆధారిత
- కెమెరాలను ఏర్పాటు వెల్లడించిన పోలీస్ ఉన్నతాధికారులు

2లో...


## 'భారతీయ అంతరిక్ష్ స్టేషన్' నమూనా విడుదల

- భారత్ సొంతగా ఐదు మాడ్యుల్స్‌తో స్టేషన్ నిర్మాణం
- 2035 నాటికి సొంతగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటుకు కృతనిశ్చయంతో ఇస్రో





2లో...



## 25న తెలంగాణ కేబినెట్ భేటీ..

### స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశం

**విశ్వంభర,హైదరాబాద్:** తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశము ందనిసమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది.
ఈనేపథ్యంలోస్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణ యంతీసు కునేఅవకాశముంది. శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీ యవ్యవహారాల కమిటీ సమావేశంలోకాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారంజరగనున్న కేబినెట్ సమావేశంలో పాతరిజర్వేషన్ల ప్రకా రం.ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘా నికి పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది.

# కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లపై విచారణ వాయిదా

### కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్నికోర్టుకు అందించిన అడ్వకేట్ జనరల్
### అసెంబ్లీలో చర్చించిన తర్వాతే నివేదికపై ముందుకు వెళ్తాం
### సీజే ధర్మాసనానికి తెలిపిన ఏజీ సుదర్శన్‌రెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ ఇచ్చిననివేదికపై మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదికను రద్దు చేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై శు క్రవారం ఉన్నత న్యాయస్థానం మరోసారి విచారణ చేపట్టింది. కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు అందించారు. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే నివేదికపై ముందుకు వెళ్తామని సీజే ధర్మాసనానికి తెలిపారు.కమిషన్ నివేదికను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడాన్ని హైకోర్టు తప్పు బట్టింది. నివేదిక వెబ్‌సైట్‌లో ఉ ంటే వెంటనే తొలగించాలని ప్రభు త్వాన్ని ఆదేశించింది. కౌంటర్ దా ఖలుకు ప్రభుత్వం, కమిషన్‌కు 3 వారాలు, ప్రతివాదుల కౌంట ర్‌పై జవాబివ్వడానికి పిటిషనర్లకు వారం గడువు ఇచ్చింది. అసెంబ్లీలో చర్చించిన తర్వాత కమిషన్ నివేదిక ఆధా రంగా చర్యలుంటాయని ఏజీ చెప్పిన నేపథ్యంలో ఎలాంటి మధ్యంతర ఉ త్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. అనంతరం విచారణను 5 వారాలకు వాయిదా వేసింది.





2లో...

## సీపీఐ తెలంగాణ కార్యదర్శిగా కూనంనేని

- రెండో పర్యాయం ఎన్నికైన సాంబశివరావు
- పార్టీలో సాధారణ కార్యకర్తగా ప్రస్థానం
- విశాలాంధ్ర పత్రికలో జర్నలిస్టుగా సేవలు
- రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కూనంనేని



2లో...

## ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలి

- రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదు
- బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలి
- డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆమోదయోగ్య పత్రంతో చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం
- ఎస్ఐఆర్ వివాదంపై విచారణ సందర్భంగా సుప్రీం సూచనలు

## ఏసీబీకి చిక్కిన వనస్థలిపురం సబ్‌రిజిస్ట్రార్

### ప్లాటు రిజిస్ట్రేషన్ చేసేందుకు రూ.లక్ష డిమాండ్
### రూ.70వేలు డాక్యుమెంట్ రైటర్ ఇస్తుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు
### సబ్‌రిజిస్ట్రార్ సూచన మేరకే డబ్బులు తీసుకున్నట్లు తెలిపిన రమేష్



**విశ్వంభర, హైదరాబాద్:** వనస్థలిపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం పరిధిలోని తుర్కయాంజల్‌కు చెందిన ఓ వ్యక్తికి 200 గజాల స్థలం ఉ ంది. ఆస్థలం రిజిస్ట్రేషన్‌కు సంబంధించి సబ్ రిజిస్ట్రార్ రాజేశ్‌ను సంప్రది ంచారు.ప్లాటు రిజిస్ట్రేషన్ చేసేందుకు రూ.లక్ష డిమాండ్ చేయగా.. రూ.70వేలకు బేరం కుదిరింది. దీనిపై ప్లాటు యజమాని ఏసీబీ అధికా రులకు సమాచారం అందించాడు. శుక్రవారం రూ.70వేలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ రమేశ్‌కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతడిని విచారించగా సబ్‌రిజిస్ట్రార్ సూచన మేరకే డబ్బులు తీసుకున్నట్లు తెలిపాడు. ఏసీబీ అధికారులు సబ్‌రిజిస్ట్రార్ రాజేశ్‌తో పాటు రమేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# సంచార జాతుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

### యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ బొల్ల శివ శంకర్ - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బొల్ల బహిరంగ లేఖ..



**విశ్వంభర,హైదరాబాద:** తెలంగాణ రాష్ట్రంలో బడుగు,బలహీన వర్గాలైన సంచార జాతులు, విముక్త జాతుల సంక్షేమం కోసం మీ నాయకత్వంలో చేపడు తున్న కార్యక్రమాలను అభినందిస్తూ, ఈ లేఖ ద్వారా ఒక ముఖ్యమైన విషయాన్ని మీ దృష్టికి తీసుకురా వాలని కన్వీనర్ యునైటెడ్ పూలే ఫ్రెంట్ బొల్ల శివ శంకర్ కోరారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 31న జరుపుకునే సంచార జాతుల దినోత్సవం (లేదా వి ముక్త జాతుల దినోత్సవం), 1952లో భారత ప్రభు త్వం సంచార జాతులను విముక్త జాతులుగా ప్రకటి ంచిన సందర్భాన్ని గుర్తుచేస్తుంది. ఈ రోజు వారికి నిజమైన స్వాతంత్ర్య దినంగా పరిగణించబడుతుంది.
తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ దినోత్సవాన్ని అధికారికంగా జరిపి, సంచార జాతుల సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు, వారి సామాజిక, ఆర్థిక ఉన్నతికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. తెలంగాణలో గుర్తించబడిన సంచార జాతులు మరియు విముక్త జాతుల జాబితా క్రింది విధంగా ఉంది.
డీ–నోటిఫైడ్ తెగలు: బోయ, బాలసంతు, బావురి, దండాసి, పాముల, పార్టీ, పైడి, పిచ్చిగుంట, రెల్లి, వడ్డెర, యెరుకల, యాత, యానాది, దాసరి, భట్టు, బుడబుక్కల, డొమ్మర, జోగుల, కైకాడి, కలింగ, కొర్చ, లోధా, మాంగ్–గరుడి, నక్కల, నిశ్ శికారి, నొక్కర్, ఒడ్డర్, రెడ్డిక, సుగాలి/లంబాడి, తెలగు పాముల. నోమాడిక్ తెగలు:డొమ్మర, జోగి, మదారి, గంగిరెద్దుల, డక్కల, మస్లిన్, ఆరె మరటి, సిక్లిగర్, బండ, యెర్రగొల్ల, పోలేరమ్మ, బావురి, బుడ్గ జంగం, చెంచు, డోమ్, గండ్ల, ఘూసి, గొడగలి, గౌడు, హత్కర్, హెూలెయ దాసరి, జలారి, కచి, కటిపాపల, కొలం, కురుమ, మాల దాసరి, మా లజంగం, మండుల, మేదరి, పెద్దమ్మ వండ్లు, పూ సల, సింధోల్లు, వంజార, ఆరె బొంధిలి, బోరేవాలె, దేవర, గంట సాయెబులు, గుడ్డి, ఇర్ల, జలకడు గువల్లు, రాజన్నలు. ఈజాతులు సామా జిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నాయి. వారి హక్కుల రక్షణ, విద్య,ఉపాధి, ఆరోగ్యం, మరియు సామాజిక సమానత్వం కోసం ప్రత్యేక చర్యలు అవసరం. మీ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని అధికారికంగా జరిపి, సంచార జాతుల సంక్షేమం కోసం కొత్త విధానాలు, కార్యక్రమాలు రూపొందించాలని మరోసారి వినమ్రంగా కోరుతున్నాము. మీ సానుకూల స్పందన కోసం ఎదురుచూస్తూ ఉంటామని బోళ్ల శివ శంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ రాయడం జరిగింది.

# ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలి

**మొదటిపేజీ తరువాయి...**

విశ్వంభర, నేషనల్ బ్యూరో: బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) వివాదంపై సుప్రీం కోర్టులోని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. "డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం" అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని (ఈసీ) ప్రశ్నించారు.

మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని



జస్టిస్ కాంత్ సూచించారు. బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయాంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి.

# 'భారతీయ అంతరిక్ష్ స్టేషన్' నమూనా విడుదల

**మొదటిపేజీ తరువాయి...**

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** అంతరిక్ష రంగంలో భారత్ దూకుడు పెంచుతోంది. 2035 నాటికి సొంతగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కృతనిశ్చయంతో ఉంది. ఈ క్రమంలో 'భారతీయ అంతరిక్ష్ స్టేషన్ ()' నమూనాను తాజాగా విడుదల చేసింది. ఢిల్లీలో భారత మండపంలో శుక్రవారం నుంచి రెండు రోజులపాటు జరిగే నేషనల్ స్పేస్ డే వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల సందర్భంగా 'బాస్'ను పరిచయం చేసింది.ప్రస్తుతం అంతరిక్షంలో రెండు స్పేస్ స్టేషన్లు ఉన్నాయి. ఒకటి ఐదు దేశాల స్పేస్ ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కాగా.. మరొకటి చైనా సొంతంగా నిర్మించుకున్న తియాంగాంగ్ స్పేస్ స్టేషన్. ఇప్పుడు భారత్ సొంతగా ఐదు మాడ్యుల్స్‌తో భారతీయ అంతరిక్ష్ స్టేషన్‌ను నిర్మించనుంది. తొలి మాడ్యుల్‌ను 2028 నాటికి నింగిలోకి పంపించడానికి ఇస్రో ప్రణాళికలు సిద్ధం చేసింది. బాస్-1 మాడ్యుల్ దాదాపు 10 టన్నులు ఉండొచ్చని అంచనా. దీన్ని భూమికి




450 కి.మీ ఎత్తులో ప్రవేశపెట్టనున్నారు.

ఇందులో దేశీయంగా అభివృద్ధి చేసిన ఇన్విరాన్‌మెంటల్ కంట్రోల్ అండ్ లైఫ్ సపోర్ట్ సిస్టమ్(ఈసీఎల్ఎస్ఎస్), భారత్ డాకింగ్ సిస్టమ్, భారత్ బెర్తింగ్ మెకానిజమ్, ఆటోమెటెడ్ హ్యాచ్ సిస్టమ్‌తోపాటు మరిన్ని సౌకర్యాలను కలిగి ఉంటుంది. అంతరిక్షం, ఔషధాలు, గ్రహాంతర అన్వేషణకు ఈ మాడ్యుల్ వేదిక కానుంది.

# బెంగాల్ జైళ్లలో ఏఐ..




**మొదటిపేజీ తరువాయి...**

విశ్వంభర, నేషనల్ బ్యూరో: జైళ్లలో నేరగాళ్ల కదలికలను ఎప్పటికప్పుడు గమనించడానికి బెంగాల్ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటుంది. నేరగాళ్లపై నిఘా కోసం ఏఐ ఆధారిత కెమెరాలను ఏర్పాటుచేస్తున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఇటీవల బెంగాల్‌లోని పరివర్తన కేంద్రాల్లో శిక్ష అనుభవిస్తున్న కరడుగట్టిన నేరగాళ్లు బయట జరిగే నేరాలకు జైళ్ల నుంచి ప్రణాళికలు వేయడం, గంజాయి అక్రమ రవాణా, బెదిరింపులు, హత్యలు వంటి నేరాలకు ప్లాన్ చేస్తుండడంతో జైలు కేంద్రాలు నేరాలకు నిలయాలుగా మారాయన్నారు. అటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించి, అడ్డుకునేందుకు వీలుగా ఏఐ ఆధారిత కెమెరాలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. బెంగాల్ వ్యాప్తంగా ఉన్న దాదాపు 60 పరివర్తన కేంద్రాల్లో ఇప్పటికే అత్యాధునిక కెమెరాలు ఉన్నప్పటికీ ఖైదీలు తమ దృష్టినుంచి తప్పించుకుంటున్నారని పోలీసులు పేర్కొన్నారు. అందువల్లే వాటిని ఏఐతో అనుసంధానిస్తున్నామన్నారు. ప్రతి ఖైదీ బయోమెట్రిక్ వివరాలను ఇందులో పొందుపరుస్తామన్నారు. ఇవి సాధారణ కెమెరాల్లా రికార్డు అవడమే కాక జైలు లోపల అనుమానాస్పద కదలికలు, తగాదాలు, విధ్వంసం,
తప్పించుకునే ప్రయత్నాలు వంటివాటిని గుర్తించి వెంటనే జైలు గార్డులను అప్రమత్తం చేస్తాయని తెలిపారు. ఇందులో ఉన్న ముఖగుర్తింపు ద్వారా భోజన సమయాల్లో, హాజరు తీసుకునే సమయంలో గైర్హాజరైన వారిని, పారిపోవడానికి ప్రయత్నించిన వారిని ట్రాక్ చేసి అధికారులను అప్రమత్తం చేస్తుందన్నారు. ముఖ్యమైన కేసుల్లో అరెస్టైన కరడుగట్టిన నేరగాళ్లు ప్రత్యేక నిఘాలో ఉంటారని తెలిపారు.

అం తేకాకుండా ఏఐ ద్వారా జైళ్లలో సెల్‌ఫోన్లు, పదునైన ఆయుధాలు, మాదకద్రవ్యాలు వంటి నిషేధిత వస్తువులను గుర్తించవచ్చని తెలిపారు. ఈ AI-ఆధారిత వీడియో విశ్లేషణలు ఖైదీల ప్రవర్తన, మానసిక ఒత్తిడి, ఆత్మహత్య ధోరణులను కూడా అంచనా వేయగలవన్నారు.

దీనివల్ల అధికారులు ముందుగానే జోక్యం చేసుకొని.. దిద్దుబాటు చర్యలు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు.

## కూకట్‌పల్లి బాలిక సహస్ర కేసు..
# టెన్త్ విద్యార్థే హంతకుడు!



**హైదరాబాద్,ఆగస్టు,22:** కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసును పోలీసులు ఛేదించారు. సహస్రను పదో తరగతి బాలుడు హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. సహస్ర ఇంటి పక్కన బిల్డింగ్‌లోనే బాలుడు ఉంటున్నాడు. బాలుడిని కూకట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి చొరబడిన బాలుడు.. చోరీ చేశాడు. దొంగతనానికి వచ్చేటప్పుడు కత్తి తెచ్చుకున్న బాలుడు.. ఆ కత్తితో ఆమెపై విచక్షణా రహితంగా పొడిచి ప్రాణాలు తీశాడు. దొంగతనం ఎప్పుడు? ఎక్కడ ఎలా చేయాలి?. చేసే సమయంలో ఏదైనా ఆపద వస్తే ఏ విధంగా తప్పించుకోవాలో పక్కాగా ప్లాన్ చేసిన బాలుడు.. బాలిక ఇంట్లో చొరబడి రూ. 80 వేలు దొంగతనం చేశాడు. ఇంకా డబ్బులు కాజేసేందుకు ఇంట్లో దేవుడి దగ్గర ఉన్న హుండీని పగులగొట్టేందుకు ప్రయత్నం చేశాడు. అదే సమయంలో బాలుడిని చూసి సహస్ర కేకలు వేయడంతో ఆమెపై దాడి చేశాడు. ఎట్టి పరిస్థితుల్లో బతకకూడదని సహస్రపై విచ్చలవిడిగా కత్తిపోట్లు పొడిచాడు.హత్య చేసిన తర్వాత పక్క బిల్డింగ్‌లో 15 నిమిషాల పాటు బాలుడు దాక్కున్నాడు. ఈ సమాచారాన్ని స్థానికంగా ఉండే ఓ ఐటీ ఉద్యోగి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఐటీ ఉద్యోగి సమాచారం ఆధారంగా బాలుడిని పోలీసులు విచారించారు. పోలీసులు విచారణలో బాలుడూ ఎంతకీ నోరు విప్పకపో వడంతో అతని ఇంట్లో సోదాలు నిర్వహించారు. బాలుడు చదువుకుంటున్న స్కూల్‌కు వెళ్లి కూడా ఎస్‌వోటీ పోలీసులు విచారించారు.ఇక బాలిక కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు స్థానికుల ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో బాలుడి తీరు అనుమానాస్పదంగా ఉండడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. బాలుడి ఇంట్లో జరిపిన సోదాల్లో సహస్రను హత్య చేసేందుకు ఉపయోగించిన కత్తి, రక్తంతో తడిచిన దుస్తులు, ఓ లేఖను స్వాధీనం చేసుకున్నారు. వచ్చీరాని ఇంగ్లీష్‌లో దొంగతనం ఎలా చేయాలో బాలుడు నేర్చుకున్నాడు.

## ఇకపై క్రిమినల్ నేతలకు
# అవకాశం ఇవ్వబోం

## 50 గంటల అరెస్ట్‌తో ఉద్యోగాలే పోతున్నాయి
## పీఎం, సీఎంలు దిగిపోకుండా ఎలా ఉంటారు



**మొదటిపేజీ తరువాయి...**

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోడీ ప్రశ్నించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు."కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం?" అని మోడీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు.

తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# ప్రతి మండలానికి అంబులెన్స్

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



విశ్వంభర, హైదరాబాద్: ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు.

"సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతు న్నాం. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడు తున్నాం.దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుసున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అంది స్తున్నాం." అని భట్టి విక్రమార్క తెలిపారు.

# సీపీఐ తెలంగాణ కార్యదర్శిగా కూనంనేని

**మొదటిపేజీ తరువాయి...**



విశ్వంభర, హైదరాబాద్: సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరోసారి ఎన్నికయ్యారు. గాజులరామారంలో జరిగిన సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల్లో ఆయన పేరును పార్టీ సీనియర్ నేత పల్లా వెంకట్‌రెడ్డి ప్రతిపాదించగా.. మరో నేత శంకర్ బలపరిచారు. కూనంనేని వరుసగా రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మూడేళ్లపాటు ఆయన పదవిలో కొనసాగనున్నారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన సాంబశివరావు పార్టీలో సాధారణ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించారు. విశాలాంధ్ర పత్రికలో జర్నలిస్టుగానూ పనిచేశారు. 1984లో కొత్తగూడెం పట్టణ సీపీఐ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1987లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగిన కొత్తగూడెం మండల పరిషత్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మండలాధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. 2005లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

1999, 2004 ఎన్నికల్లో సుజాతనగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2009లో కొత్తగూడెం నుంచి పోటీ చేసి.. అప్పటి మంత్రి వనమా వెంకటేశ్వరరావును ఓడించి శాసనసభలో అడుగుపెట్టారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను గుర్తించి ఖమ్మం జిల్లాలో 450 కి.మీ. పాదయాత్ర నిర్వహించారు. 2023 ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధించారు.

# సీపీఐ అగ్రనేత నేత సురవరం సుధాకర్‌రెడ్డి కన్నుమూత

## ఏఐఎస్ఎఫ్ నుంచి ప్రారంభమై సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శివరకు కొనసాగిన ప్రస్థానం - రెండు సార్లు లోక్‌సభ సభ్యునిగా సేవలు



విశ్వంభర, హైదరాబాద్: సీపీఐ అగ్రనేతమాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి (83) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో కొన్నిరోజులుగా చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. మహబూబ్‌నగర్ జిల్లా కొండ్రావుపల్లి గ్రామంలో 1942 మార్చి 25న సుధాకర్‌రెడ్డి జన్మించారు. 1998, 2004 లోక్‌సభ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ స్థానం ఎంపీగా నుంచి ఎన్నికయ్యారు. ఏఐఎస్ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. హొసురవరం సుధాకర్‌రెడ్డి తండ్రి వెంకట్రామిరెడ్డి స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలోనూ పాల్గొన్నారు. సుధాకర్‌రెడ్డి 1974లో విజయలక్ష్మిని వివాహం చేసున్నారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కర్నూలులోని ఉస్మానియా కళాశాల నుంచి బీఏ చేశారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ పట్టాపొందారు.

**పాఠశాల స్థాయి నుంచే పోరాటం..**

1968లో ఎల్ఎల్ఎమ్‌లో చేరినప్పటికీ విద్యార్థి నాయకుడిగా కొనసాగడంతో దాన్ని పూర్తి చేయలేకపోయారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1957లో కర్నూలులో చదువుతున్న సమయంలో పాఠశాలల్లో బ్లాక్ బోర్డ్స్,చాక్‌పీస్, ప్రాథమిక అవసరాలకోసం ఆయన ఆందోళన చేపట్టారు. ఇది కర్నూలులోని అన్ని పాఠశాలలకు విస్తరించి ఉద్యమంగా మారింది. 1960లో ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ 62రోజుల పాటు చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన ఢిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు.

**రాజకీయ పదవులు..**

1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో నల్గొండ పార్లమెంట్ నుంచి 12వ లోక్ సభకు ఎన్నికయ్యారు. ఇదే సంవత్సరం ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. 2004లో జరిగిన 14వ లోక్‌సభ ఎన్నికల్లో నల్గొండ నుంచే రెండోసారి ఎన్నికయ్యారు. ఈ సమయంలోనే సురవరం కార్మిక పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ అయ్యారు. 2007లో హైదరాబాద్‌లో జరిగిన సీపీఐ జాతీయ మహాసభల్లో ఉప ప్రధానకార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2012 పట్నాలో జరిగిన జాతీయ మహాసభల్లో పార్టీ ప్రధానకార్యదర్శిగా నియమితులయ్యారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు.

ప్రజా విశ్వంభర
శనివారం 23 - 8 - 2025
www.vishvambhara.com


## సేవ్ హైదరాబాద్‌ను అడ్డుకున్న పోలీసులు



విశ్వంభర, హైదరాబాద్ః గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల పరిశుభ్రత సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం "సేవ్ హైదరాబాద్" ఉద్యమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, మహిళా నాయకులు హౌస్ అరెస్టులకు గురయ్యారు. శుక్రవారం తెల్లవారుజామున ప్రారంభించిన నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునే ఉద్దేశ్యంతో, పెద్ద ఎత్తుగడగా సెక్రటేరియట్ పరిసరాల్లో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. పలువురు నేతలు, కార్యకర్తలను అరెస్టు చేసి సెక్రటేరియట్‌లో ప్రవేశం నిరోధించారు. బీజేపీ నేతలు సెక్రటేరియట్ వద్ద గ్రేటర్ హైదరాబాద్ పరిసరాల్లో పరిశుభ్రత, డ్రైనేజీ, రోడ్డు, భద్రత సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం పై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వారి నిరసనలు శుక్రవారం నేరుగా సర్వసాధారణులకు సమాచారముగా, సమస్యలపై జాగరణకు నిర్వహించబడ్డాయి. ఈ నేపథ్యంలో పోలీసులు చర్యలు తీసుకుని హౌస్ అరెస్టులు, అరెస్టులతో ఉత్కంఠ పరిస్థితులు కనిపించాయి.



సుభాష్ చంద్రబోస్ వర్ధంతి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని రాంనగర్లో వారి నివాసంపై మాజీ గవర్నర్ బండారుదత్తాత్రేయనివాళులుఅర్పించారు.
విశ్వంభర, రాంనగర్



నూతనంగా ఎన్నికైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులతో కలిసి మహాసభ లో అభివాదం చేస్తున్న సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా , కార్యదర్శి కె. నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా

## ఘనంగా రాజా బహదూర్ వెంకటరాం రెడ్డి జయంతి



విశ్వంభర, హైదరాబాద్ఃరాజా బహదూర్ వెంకటరాం రెడ్డి 156వ జయంతి వేడుకలు నారాయణగూడ వైఎంసిఏ చౌరస్తాలో ఘనంగా నిర్వహించబడ్డాయి. హైదరాబాద్ సీపీ సి.వి. ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిజాం కాలంలో 14వ కొత్వాల్గా సేవలందించిన రాజా బహదూర్ వెంకటరాం రెడ్డిపై సి.వి. ఆనంద్ ప్రసంగమిచ్చి ఆయన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ పోలీసు అధికారులు బంగారు పతకాలు, నగదు బహుమతులతో సత్కరించబడ్డారు. తూర్పు మండల డీసీపీ, రాజా బహదూర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## 40 ఏళ్ల కిందట రాజీవ్ గాంధీ.. ఇప్పుడు రాహుల్ గాంధీ!

విశ్వంభర, నేషనల్ బ్యూరోః ఓటర్ల జాబితాలో లోపాలను ఎత్తిచూపుతూ బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర'ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం జమాల్‌పూర్‌లోని మసీదుకు వెళ్లారు. ఆయన తండ్రి రాజీవ్ గాంధీ కూడా గతంలో ఇదే మసీదును సందర్శించారు. దీంతో కొందరు అప్పటి ఫొటోను, ఇప్పటి రాహుల్ గాంధీ ఫొటోను పోల్చుతూ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహిస్తున్న రాహుల్‌గాంధీ జమాల్‌పూర్‌లోని ఖాన్కా రెహమానీ మసీదును సందర్శించారు. అక్కడ ఉన్న మసీదు పెద్ద మౌలానాను కలిశారు. రాహుల్‌తో పాటు ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ కూడా ఉన్నారు. రాహుల్ తండ్రి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కూడా 1985లో ఈ మసీదును సందర్శించారు. అప్పటి నుంచి మసీదుతో వారి కుటుంబానికి ఉన్న అనుబంధం కొనసాగుతూ వస్తోంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ కూడా 40 ఏళ్ల క్రితం తన తండ్రి కూర్చున్న చోటే కూర్చుని మౌలానాతో ముచ్చటించడంతో ఈ ఫొటో వైరల్‌గా మారింది. గతంలో మహాత్మా గాంధీ, నెహ్రూ సహా అనేక మంది ప్రముఖులు ఈ మసీదును సందర్శించారు.




# ప్రజా సమస్యల్లో విఫలమైన కాంగ్రెస్

## ఉద్యోగులు, రైతుల పక్షాన బీజేపీ పోరాటం: కిషన్ రెడ్డి



విశ్వంభర, హైదరాబాద్ః భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను తీవ్రంగా ఎండగట్టారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా తెలంగాణ విముక్తి ఉద్యమంలో గొప్ప పాత్ర వహించిన పాత్రికేయుడు షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అట్టి మహనీయుల త్యాగం, సర్దార్ వల్లభభాయ్ పటేల్ చొరవతోనే హైదరాబాద్ నిజాం రాజ్యం భారతదేశంలో విలీనం అయిందని గుర్తుచేశారు. ఈ క్రమంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17ను తెలంగాణ లిబరేషన్ డేగా కేంద్రం నిర్వహిస్తోందని, ఈ ఏడాది కూడా ఘనంగా జరపనున్నట్లు వెల్లడించారు. హైదరాబాదు నగర అభివృద్ధిపై మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ హయాంలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలోనూ ఎలాంటి ప్రామాణిక అభివృద్ధి జరగలేదని ఆయన విమర్శించారు. తరచూ వీధిలైట్లు, రహదారులు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సదుపాయాల కోసం ప్రజలు ఇబ్బంది పడుతుండగా, ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తోందని అన్నారు. జీహెచ్‌ఎంసీ, మెట్రో వాటర్ వర్క్స్ వంటి ప్రధాన విభాగాలకు నిధులు లేకుండా చేశారని, కాంట్రాక్టర్ల బకాయిలు కూడా చెల్లించకపోవడం దౌర్భాగ్యమని తీవ్రంగా విమర్శించారు. నగర సమస్యల పరిష్కారం కోసం బిజెపి చేపట్టిన నిరసనల క్రమంలో నాయకులపై అరెస్టులు, హౌస్ అరెస్టులు చేయడాన్ని ఆయన ఖండించారు. కాంగ్రెస్ పాలనలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పెరుగుతున్నాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని జి.కిషన్ రెడ్డి ఎత్తిచూపారు. పెండింగ్ డీఏలు, కొత్త పీఆర్సీ, పెన్షన్, హెల్త్ కార్డులు, జీపీఎఫ్ విత్డ్రా సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, ఉద్యోగ సంఘాల పోరాటానికి బిజెపి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. రైతుల సమస్యలపై మాట్లాడుతూ, కేంద్రం 80,000 కోట్ల సబ్సిడీతో యూరియాను తక్కువ ధరలో అందజేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కృత్రిమ కొరత, బ్లాక్ మార్కెట్ పెరుగుతోందని ఆయన మండిపడ్డారు. రైతులకు సరైన ధరలో యూరియా అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు. చివరగా, హైదరాబాద్ అక్రమ భూవ్యాపారాల కేంద్రంగా మారిందని, నగర ప్రజా సమస్యలు మాత్రం పరిష్కారం కాని దుస్థితి నెలకొన్నదని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోసం పోరాటం చేయడంలో బిజెపి వెనక్కు తగ్గదని, ఉద్యోగులు, రైతులు, హైదరాబాదీల మద్దతుతో ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

## సమాజంలో ఎర్ర జెండా పట్ల ప్రజల నమ్మకాన్ని కాపాడాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి




విశ్వంభర, తెలంగాణ బ్యూరోః సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో అగస్టు 2025లో జరిగింది. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ భద్రతగా సన్నద్ధమవ్వాలని, ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలోని పేదలు ఎర్ర జెండా వద్దకు వెళ్ళితే తమకు ఆశ్రయం, నీడ దొరుకుతుందని నమ్మకాన్ని పోగొట్టకుండా ఉంచేందుకు ఉద్యమ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. భూమి సమస్యలు ఇంకా గ్రామ స్థాయిలో ఉన్నాయని, అవి పరిష్కరించుకునేందుకు సరైన ఉద్యమాలు కొనసాగించాలని ఆదేశించారు. బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యం పేరుతో నియంతృత్వ, ఫాసిస్టు విధానాలు నిర్వహిస్తున్నప్పటి పరిస్థితిని తీవ్రంగా విమర్శిస్తూ, వామపక్ష విభాగాలు కలిసి బిజెపి పాలనను ఎదుర్కోమని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా తక్కెలపల్లి శ్రీనివాసరావు మరియు ఇ.టి. నర్సింహా ఎన్నికయ్యారు. మొత్తంగా 101 మంది సభ్యులతో కొత్త రాష్ట్ర సమితి ఏర్పాటు చేయబడింది. కొత్త నాయకత్వాన్ని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా అభినందించారు. రాష్ట్రంలో సిపిఐని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రగతిశీలంగా ముందుకు నడిపించాలని సూచించారు. ఈ సభలో పార్టీ ప్రాతినిధ్యం పెంచుకోవడం ద్వారా స్థానిక సంస్థలలో బలం పెంచుకునేందుకు ప్రత్యేక అవకాసాలున్నాయని, దీనిపై సక్రియంగా పని చేయాలని పిలుపునిచ్చారు. అలాగే వివిధ జిల్లాల నుండి ఎంపిక అయిన కొత్త సభ్యులతో కూడిన రాష్ట్ర కార్యవర్గం, ఆహ్వానితుల వివరాలు మరియు పార్టీ విధానాల గురించి చర్చించారు. సిపిఐ ఈ మహాసభ ద్వారా ఇకపై స్థానిక ఎన్నికలలో విజయం సాధించి ప్రజల నమ్మకాన్ని మరింతగా బలపజేయడం, భూ సమస్యల పరిష్కారంలో క్లీన్ ఉద్యమాలతో సమాజానికి సేవ చేయడం, అలాగే వామపక్ష ధోరణిని బలోపేతం చేయడం లక్ష్యంగా నిరుద్యోగ ఉద్యమాలను మరింతగా మరింతగా అభివృద్ధి చేయాలని ఉద్దేశించింది.

## కాంగ్రెస్‌పై మాట్లాడిన కేటీఆర్ క్యారెక్టర్ లేనోడు


# కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ రాలేదు

**- తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ నీకు ఇప్పుడు చిల్లర పార్టీ అయ్యిందా..? - కాంగ్రెస్ పార్టీ నుంచే రాజకీయాలు నేర్చుకున్న మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసేనా..?- సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే ..అమెరికా లో నువ్వుజీతం మీదనే బతికే వాడివి**
**- కేటీఆర్ పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు**




విశ్వంభర,హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించిన కేటీఆర్‌కు క్యారెక్టర్ లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఇచ్చిన పార్టీపై ఇలా మాట్లాడటం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని మండిపడ్డారు. శుక్రవారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. "వందేళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ మీకు థర్డ్ క్లాస్ పార్టీగా, చిల్లర పార్టీగా కనిపిస్తోందా? ఆ పార్టీ నుంచే రాజకీయాలు నేర్చుకున్న మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?" అని నిలదీశారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ సాధ్యమైందని స్వయంగా కేసీఆర్ అసెంబ్లీలో చెప్పిన మాటలను కేటీఆర్ మరిచిపోయారా అని ధ్వజమెత్తారు. తెలంగాణ రాకపోయి ఉంటే కేటీఆర్ కుటుంబం పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలని జగ్గారెడ్డి హితవు పలికారు. "సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు అమెరికాలో జీతం మీద బతికేవారు. మీ కుటుంబం వేల కోట్లు సంపాదించే అవకాశం ఉండేది కాదు" అని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన తర్వాత సోనియా గాంధీ ఇంటికి వెళ్ళి కలిసినప్పుడు లేనిది, ఇప్పుడు కాంగ్రెస్ చిల్లర పార్టీగా ఎందుకు కనిపిస్తోందని ఆయన ప్రశ్నించారు. పదేళ్లు మంత్రిగా పనిచేసినా కేటీఆర్‌కు రాజకీయ పరిణతి రాలేదని, బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని జగ్గారెడ్డి అన్నారు. ఆయన తాత, నానమ్మ బతికి ఉంటే ఇలాంటి మాటలకు చెంప మీద కొట్టేవారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ చేసిన దీక్ష కూడా నాటకంలో భాగమేనని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తారా? అవకాశవాద రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటూ ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ వైఖరులను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎండగట్టారు. తాను సచివాలయంలో సమీక్షలు నిర్వహిస్తే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసమే తాను సమీక్షలు చేస్తానని, వాటిని ఆపేది లేదని స్పష్టం చేశారు. యూరియా ఇవ్వాల్సింది కేంద్రమేనని మీరు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నామ్ చేస్తున్నారని అన్నారు . కిషన్ రెడ్డి కేంద్రమంత్రి ఐనా స్క్రిప్ట్ రీడరే అని అన్నారు. వేల కోట్లు రైతులకు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, యూరియా కేంద్రం ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇవ్వకుండా ఉంటుందా..? అని పేర్కొన్నారు . బిఆర్ఎస్ బీజేపీ నేతల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి జగ్గారెడ్డి పేర్కొన్నారు .సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల రైతులకు యూరియా అందించే పనిలోనే ఉన్నారని కేంద్రం దగ్గర తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని రైతులు గమనించాలని జగ్గారెడ్డి విజ్ఞప్తి చేసారు .

## ఐదేళ్ల తర్వాత తెరుచుకొన్న భారత్-చైనా బోర్డర్ ట్రేడ్ పాయింట్స్..!



విశ్వంభర, నేషనల్ బ్యూరోః భారత్-చైనాల మధ్య దాదాపు ఐదేళ్ల తర్వాత మూడు సరిహద్దు వాణిజ్య కేంద్రాల మార్గాలు తెరుచుకొన్నాయి. ఆయా ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు, టిబెట్ ప్రాంతంలో ఆర్థిక వ్యవస్థలకు ఇవి అత్యంత కీలకమైనవి. ఇరుదేశాలు ఈ పాస్‌లు తెరుచుకొన్న విషయాన్ని అధికారికంగా ప్రకటించాయి. ఇటీవల ఇరుదేశాల విదేశాంగ మంత్రులు వాంగ్‌యీ, జైశంకర్ న్యూదిల్లీలో భేటీ సందర్భంగా ఈనిర్ణయం తీసుకొన్నారు. తాజాగా తెరుచుకొన్న మార్గాల్లో హిమాచల్‌ప్రదేశ్‌లోని ది షిప్కిలా పాస్, ఉత్తరాఖండ్‌లోని లిపులేక్ పాస్, సిక్కింలోని నాథులా పాస్ ఉన్నాయి. 2020లో కొవిడ్ వ్యాప్తిని అరికట్టేందుకు వీటిని మూసివేశారు. ఆ తర్వాత ట్రేడర్లు డిమాండ్ చేస్తున్నా.. సరిహద్దు ఘర్షణలు, దీర్ఘకాలికంగా ఉన్న సైనిక ఉద్రిక్తతలతో అవి మళ్లీ తెరుచుకోలేదు. ఈ ట్రేడ్ పోస్టులు ఇరువైపులా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలు వాడుకొనేవారు. ఈ మార్గాలు చైనా వైపు షిగాట్సె, లాసా, న్యింగ్చిలను చేరతాయి. వాస్తవానికి ఈ మార్గాల్లో వాణిజ్యం మే-నవంబర్ మధ్యలోనే జరుగుతుంది. వాస్తవానికి ద్వైపాక్షిక వాణిజ్యానికి భిన్నంగా.. ఈ మార్గాల్లో జరిగే వ్యాపారంలో భారత్ ఎక్కువ ఎగుమతులతో లబ్ధి పొందింది.లి ఈ మూడింట నాథులా పాస్ అత్యంత రద్దీగా ఉండే మార్గం. రాకపోకలు, వాణిజ్యం అత్యధికంగా దీనినుంచే జరుగుతుంది. సిక్కిం-టిబెట్‌ల మధ్య బలమైన వాణిజ్యానికి ఇదే కారణం. 2016లో ఈ మార్గం నుంచి అత్యధికంగా రూ.82.6 కోట్ల విలువైన వాణిజ్యం జరిగింది. ఆ తర్వాత మళ్లీ తగ్గుతూ వచ్చింది.

## పదేళ్లలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాటలు: కర్ణాటక సీఎం



విశ్వంభర, నేషనల్ బ్యూరోః ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విమర్శలకు దారితీసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడంపై శుక్రవారం జరిగిన అసెంబ్లీలో సీఎం సిద్ధరామయ్య స్పందించారు. ప్రతిపక్షాల విమర్శలను తోసిపుచ్చుతూ భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ అటువంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. పదేళ్లలో.. భాజపా పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాట ఘటనలు జరిగాయని.. బీజేపీ నేతలు వాటిపై ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. 2008 హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో తొక్కిసలాట, అదే ఏడాది జరిగిన జోధ్‌పుర్ తొక్కిసలాట, 2021లో హరిద్వార్, 2013 రతన్‌గఢ్, 2023లో మధ్యప్రదేశ్, 2024 హాథ్రస్ వంటి ఘటనల్లో జరిగిన తొక్కిసలాటల్లో వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పుడు భాజపా నేతలు ఏం చేశారని సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ఏడాది జనవరిలో ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించిన కుంభమేళాలో తొక్కిసలాట జరిగి 39 మంది ప్రాణాలు కోల్పోతే ఆ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మృతుల వివరాలు కూడా వెల్లడించలేదన్నారు. ఐపీఎల్ మ్యాచ్‌లో ఆర్సీబీ విజయం సాధించడాన్ని గర్వంగా భావించి పెద్దమొత్తంలో అభిమానులు రావడంతో చిన్నస్వామి స్టేడియంలో దుర్ఘటన జరిగిందన్నారు

## కుక్కలకు వీధుల్లో ఆహారం పెట్టొద్దు.. సుప్రీం కీలక ఆదేశాలు

విశ్వంభర, నేషనల్ బ్యూరోః వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు వెలువరించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటుచేయాలని పేర్కొంది. ఆ ప్రాంతాల్లో మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటుచేయాలని వెల్లడించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారంఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకొని ఈ ఆదేశాలు జారీచేస్తున్నట్లు చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తంచేసిన ద్విసభ్య ధర్మాసనం దిల్లీలో అవి ఎక్కడా కనిపించడానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది. ఈ ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది.

# అప్పుడు కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు వచ్చేది కాదు: అమిత్ షా


విశ్వంభర, తిరువనంతపురం: తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్ర్యం పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు.

ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజ్రీవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు."జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో ఢిల్లీని బిజెపి ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజ్రీవాల్ అరెస్టైన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు.

ఇలాంటి నిబంధనను రాజ్యాం గం రూపొందించినప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలి"అని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.



# తెలుగు జాతీయతకు ప్రతీక.. ప్రజల మనిషి టంగుటూరి ప్రకాశం



మహోన్నత స్వాతంత్ర్యోద్యమ నాయకుల్లో తెలుగు బిడ్డ, ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఒకరు. టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగు జాతీయతకు ప్రతీకగా, ఆంధ్రప్రదేశ్ నిర్మాతగా, నవీనాంధ్ర పితగా పేరుపొందారు. తల్లి ధైర్యమే ప్రకాశం జీవితానికి తొలి బీజం. పేదరికం పుటం పెడితే, కళాకారుడిగా జీవితం– సమాజం పట్ల అవగాహన పెంచింది. గురువు మార్గదర్శనం ముందుకు నడపగా, మొండితనం విజయమై నడిచివచ్చింది. స్నేహితుల సహకారం అండగా నిలిస్తే, ముక్కుసూటితనం ఆదర్శనీయ శక్తిగా నిలబెట్టింది. ఉజ్జ్వల దేశభక్తి, నిరుపమాన త్యాగగుణం, అలుపెరగని కార్యదీక్ష... మహోన్నతుడిగా మలచాయి. గాంధీ మహాత్ముడు వంటి వ్యక్తులు ఆయన స్వభావాన్ని ప్రశంసించారు.'మనం 1928లో సైమన్ కమిషన్‌ను బాయికాట్ చేసిన సమయంలో చెన్నపట్నంలో గల ఇతర నాయకులు సైమన్ రాకను ఎదిరించలేక చెన్నపట్నం వదిలి వెళ్ళి పోయారు. ప్రకాశంగారు మాత్రం మిలిటరీ పోలీ సులు అడ్డుకోబోయినప్పుడు చొక్కా విప్పి కాల్చమని తన ఛాతీని చూపించిన సాహసి అయ్యారు. కనికరం ఎరుగని బ్రిటిష్ తుపాకికి గుండెలు చూపిన ధైర్యశాలి ప్రకాశం– 'ఆంధ్రకేసరి'గా కీర్తి గడించారు. ఆదర్శ నాయకుడై స్ఫూర్తినందించా రు.పదవుల కోసం ఆయన ఎన్నడూ పాకులాడలేదు. పదవులే ఆయనను వరించాయి. ఆయన దేనిని నమ్మారో దానినే త్రికరణ శుద్ధిగా ఆచరిం చారు. లక్షలాది రూపాయలు సంపాదించి, అంతా ప్రజల కోసమే ఖర్చుచేశారు. తన కోసం ఆయన పైసా కూడా మిగుల్చుకోలేదు. నాటి లోక్‌సభ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్ ఆయన ధైర్యాన్నీ, నిస్వార్థ పరత్వాన్నీ కొనియాడిన విధానాన్ని చూస్తే ప్రకాశం వ్యక్తిత్వం అర్థమవుతుంది. ఆయన తన సర్వస్వం దేశ స్వాతంత్ర్య సమరంలో త్యాగం చేసిన మహావ్యక్తి, మరణించే నాటికి ఒక రాగి పాత్ర అయినా మిగుల్చుకోలేదు'.

**బాల్యం నుంచే ఎదురీత..**

1872 ఆగస్టు 23న పేదరికంలో పుట్టిన ప్రకాశం చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయారు. భర్త దూరమైనా, మొక్కవోని ధైర్యంతో పూటకూళ్ల వృత్తిని చేపట్టిన ప్రకాశం తల్లి కుమారుణ్ని తీర్చిదిద్దారు.నాలుగో క్లాస్ చదువుతున్న ప్రకాశం తన పరీక్ష ఫీజుకు మూడు రూపాయలు లేక, వాటికోసం తన ఊరుకు 25 మైళ్ళ దూరంలో ఉన్న వాళ్ళ బావగారింటికి కాలినడకన బయల్దేరాడు. తీరా చేసి బావగారింటికి వెడితే 'నాదగ్గర మాత్రం ఎక్కుడున్నాయిరా' అన్నాడా బావ . చేసేదేముందనుకుంటూ కాళ్ళీడ్చుకుంటూ 25 మైళ్ళు తిరిగి నడుచుకుంటూ ఇంటికొచ్చేశాడు ప్రకాశం.ఆ పరిస్థితికి తల్లడిల్లిపోయిన ఆతని తల్లి తన పెళ్ళినాటి పట్టుచీరను అమ్మి ఆ మూడురూపాయల ఫీజు కట్టింది. అప్పుడే ఒంగోలు మిషన్ హైస్కూలులో పనిచేసే ఇమ్మానేని హనుమంతరావు నాయు డు ప్రకాశంలో నటుణ్ని గుర్తించి, స్త్రీ పాత్రలకు బాగుంటారని భావించారు. రుసుము లేకుండా మిషన్ హైస్కూల్‌లో చేర్పించి, వాత్సల్యం చూపారు. వకీలు అవ్వాలన్న ఆకాంక్ష చిన్నతనం నుంచే నరనరాల్లో నింపుకొని మద్రాసు న్యాయ కళాశాలలో చదివి రెండో శ్రేణి ప్లీడరుగా నమోదయ్యారు. గురువును వదలి ఉండలేక రాజమండ్రిలోనే వృత్తిని చేపట్టారు. గురువుతో పాటు చిలకమర్తి లక్ష్మీనరసింహంతో కలిసి ఓ నాటక సమాజాన్ని స్థాపించి అనేక పాత్రల్లో ఒదిగిపోయి ప్రేక్షకులను మెప్పించేవారు. మొదటి నుంచీ రాజకీయాల పట్ల ఆసక్తి కలిగిన ప్రకాశం 27ఏళ్ల వయసులో మున్సిపల్ కౌన్సిలర్‌గా, తరవాత చైర్మన్‌గా ఎన్నికయ్యారు. స్నేహితుల సహకారంతో 1904లో ఇంగ్లాండ్ వెళ్ళి, బారిస్టర్ పూర్తి చేసి, మద్రాస్ హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారు. మద్రాస్ మైలాపూర్ అరవ మేధావులతో పోటీపడి ఆ రోజులలోనే (1917–18 నాటికే) రోజుకు వెయ్యి రూపాయల ఫీజు తీసుకునే స్థాయిలో, కోస్తా జిల్లాలన్నిటిలో భూములు బంగళాలు కొనుగోలు చేసేటంతగా ఎదిగిన మన కాలపు మేరునగధీరుడు టంగుటూరి ప్రకాశం పంతులు.పట్టుదల, ఆత్మవిశ్వాసం, న్యాయం వైపు నిలబడే లక్షణాలు పేరు ప్రఖ్యాతులు సంపాదించిపెట్టాయి. బారిష్టర్ల సంఘానికి అధ్యక్షుడిగా, మద్రాసు లా టైమ్స్ పత్రిక సంపాదకులుగా అనేక బాధ్యతలు నిర్వర్తించారు. పేదల పక్షపాతిగా పేరుతో పాటు డబ్బునూ గడించారు.

వందేమాతరం, స్వదేశీ ఉద్యమ సమయాల్లో ప్రకాశం ధైర్యంగా అనేక సభలకు అధ్యక్షత వహించారు. 1921లో నాగ్‌పూర్ కాంగ్రెస్ సహాయ నిరాకరణోద్యమంలో భాగంగా ఎందరో మహనీయులు తమ వృత్తులను మానేస్తున్నట్లు ప్రకటించారు. ప్రకాశం కూడా అదే బాటలో నడిచారు. గాంధీజీ పిలుపుతో తన ప్లీడరు వృత్తిని వదిలి జాతీయోద్యమంలోకి ఉరికాడు. దేశం కోసం వృత్తిని విడిచి, ఆర్జనను ప్రజలకు పంచిపెట్టిన ప్రకాశం స్ఫూర్తి ఈతరం యువతకు ఆదర్శనీయం. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన స్వరాజ్య పత్రికను ప్రారంభించారు. నిర్భయంగా వార్తలను అందిస్తూ బ్రిటిష్ పాలకులకు నిద్ర లేకుండా చేసిన ఆ పత్రిక ఆంగ్లం, తెలుగు, తమిళ భాషల్లో వెలువడేది.గాంధీజీ నిజమైన అనుచరునిగా ఆయన మెప్పును పొందాడు. అదే గాంధీజీ కొందరి చెప్పుడు మాటలు విని ఆయనను తప్పు పట్టుకుంటే గాంధీజీని సైతం నిలదీశాడు. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాన్ని నాటి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రకాశం ముందుండి నడిపించారు. ఆ సమయంలో ప్రభుత్వం కాల్పుల ఉత్తర్వులను జారీ చేసింది. అప్పటికే ఓ యువకుడు వీరమరణం పొందారు. అతడి భౌతిక దేహాన్ని చూడటానికి వెళ్తున్న ప్రకాశాన్ని సిపాయిలు అడ్డుకున్నారు. ముందుకు వెళితే కాల్చాల్సి ఉంటుందని హెచ్చరించారు. ధైర్యముంటే తనను కాల్చమంటూ బ్రిటిష్ తుపాకికి గుండెను చూపి నిలబడ్డారు. వెంటనే తుపాకి నేలను చూసింది, జైజై నినాదాలు ఆకాశాన్ని తాకాయి. ఆ తరవాత 1929 లాహోర్ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ మీద తిరుగుబాటు చేసి, రాష్ట్ర అధ్యక్ష పదవికి, కేంద్ర శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి, తిరిగి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం గాంధీజీ దండి సత్యాగ్రహానికి చలించిపోయి, కేంద్ర శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి, ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, అరెస్టయి జైలుకు వెళ్ళారు. ఆ సమయంలో కుటుంబం ఆర్థికంగా చితికిపోయి, ఎన్నో ఇబ్బందులు పడాల్సి వచ్చినా ఏ మాత్రం చలించలేదు. 1945లో జైలు నుంచి విడుదలై తెలుగు నాట విస్తృతంగా పర్యటించారు. భావి తరాలకు ఆదర్శం: టంగుటూరి ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి 1946లో ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రిగా మహాత్ముడి బాటలో అనేక ప్రజాహిత నిర్ణయాలు తీసుకున్నారు. రాజకీయ ఖైదీల విడుదల, గ్రామస్థుల నుంచి వసూలైన ఉమ్మడి పన్ను తిరిగి పంపకం, 1942 ఉద్యమంలో నష్టపోయిన ఉపాధ్యాయులకు ఉద్యోగాలు, భారత స్వరాజ్య ఉద్యమ జెండాను ప్రభుత్వ భవనాల మీద ఎగురవేయరాదనే నిషేధం రద్దు, హరిజనులకు దేవాలయ ప్రవేశం, పలు జిల్లాల్లో మద్యనిషేధం, ఆహార ధాన్యాల కొనుగోలు, పంపిణీ పథకం లాంటి ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామీ ణ విశ్వవిద్యాలయం స్థాపించడమే కాకుండా గ్రామ సేవకుల శిక్షణా శిబిరం నెలకొల్పారు. గ్రామీణాభివృద్ధి స్ఫూర్తి నుంచి వచ్చినదే ఫిర్కా అభివృద్ధి పథకం. అందులో పలువురు స్వాతంత్ర్య సమరయోధులకు ఉద్యోగాలు ఇచ్చారు. శాంతి భద్రతల సమస్య ఎప్పుడొచ్చినా పోలీసులతో పని లేకుండా స్వయంగా రంగంలోకి దిగేవారు. కార్మికుల సమస్యలను, మత ఘర్షణలను అనేకమార్లు నేరుగా పరిష్కరించారు. 1947లో స్వాతంత్ర్యం రాకముందే అవిశ్వాస తీర్మానం కారణంగా పదవీచ్యుతులయ్యారు. అదే గాంధీజీ కొందరి చెప్పుడు మాటలు విని ఆయనను తప్పు పట్టుకుంటే గాంధీజీని సైతం నిలదీశాడు.ఆ తరవాత, ఆంధ్రరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు. కేవలం 13 నెలల తన ప్రభుత్వ కాలంలో ఆ రోజుల్లోనే 14 నీటి పారుదల ప్రాజెక్టులు స్థాపించాడు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపించాడు. తెలుగు వారికి ఓ హైకోర్టు స్థాపించాడు. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణకు కావలసిన మార్పులకు శాసనబద్ధత కల్పించాడు. సహకార రంగంలో తెలుగు రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపాడు. బెజవాడలో కాటన్ దొర కట్టిన బరాజ్ కొట్టుకుపోయే పరిస్థితి వస్తే ఆనాటి కేంద్ర ప్రభుత్వం పైసా కూడ ఇవ్వలేమని స్పష్టం చేస్తే, రాష్ట్ర నిధులన్నీ మళ్ళించి యుద్ధ ప్రాతిపదికన బరాజ్‌ను బాగుచేయించి నిలబెట్టాడు. ఆ భారాన్ని పన్నుల రూపంలో ప్రజలమీద వెయ్యకుండా ఆ లోటును సరిదిద్దాడు. అందుకే ప్రజలందరూ ఆ బ్యారాజ్‌ను ఆయన పేరునే ప్రకాశం బ్యారేజ్‌గా పిలుచుకుంటున్నారు. రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా దేశంలోనే తొలిసారిగా ఖైదీలందరినీ విడుదల చేశాడు. అంతటి మహనీయుడు తన చరమ దశలో కటిక దారిద్ర్యాన్ని అనుభవించాడు. తనను శాలువతో సత్కరిస్తే 'ఈ శాలువ నాకెందుకురా! ఆ డబ్బుతో అరటిపళ్ళు కొనితెస్తే ఓ పూట గడిచేది కదురా!!' అని తన అనుచరునితో అన్నారంటే ఆయన పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. ప్రకాశం 84 ఏళ్ల వయసులో సైతం రాష్ట్రమంతా పర్యటిస్తూ రోహిణీ కార్తె మండుటెండలో వడదెబ్బకు మరణించిన ఇద్దరు ముదుసలుల కుటుంబ పరామర్శ కోసం వెళ్ళి తాను వడదెబ్బకు గురై, 18 రోజులు ఉస్మానియా ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి పరమపదించారు. చిన్నతనం నుంచి ఆయన బాధలకు, దుఃఖాలకు కలత చెందలేదు. ఎదిరించి నిలబడ్డారు. ప్రజల శ్రేయస్సు కోసం తప్ప తన సుఖం కోసం పాకులాడలేదు. కుమారు డిగా, విద్యార్థిగా, శిష్యుడిగా, గురువుగా, పత్రికా సంపాదకుడిగా, రాజకీయ నాయకుడిగా ప్రతి సందర్భంలో నమ్మిన సిద్ధాంతానికి నిలబడిన ప్రకా శంలోని పట్టుదల, నిర్భీతి, నిష్కపటం, నిష్కళంక వ్యక్తిత్వం భావితరాలకు ఆదర్శనీయం!

**మహాత్ముడి బాటలో నడిచారు..**

మహాత్మాగాంధీ అత్యంత నమ్మకంతో తన నిజమైన వారసుడిగా ప్రకాశాన్ని గుర్తించారు. దానికి తగ్గట్టుగానే ఖాదీ, మద్యపాన నిషేధం, హరిజనుల అభ్యున్నతి, గ్రామీణాభివృద్ధి, ఫిర్కా పథకం, ఉత్పత్తి, వినియోగదారుల సహకార సంఘాలు తదితర పథకాల ద్వారా మహాత్ముడి ఆలోచనలను అమలు చేసి చూపించారు. స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులుగా చట్టంలో పంచాయతీ వ్యవస్థకు స్థానం కల్పించేందుకు ఎంతగానో కృషి చేశారు. గ్రామీణ భారత పునాదులపై రాజ్యాంగం ఆరం భం కావాలన్నదే మహాత్ముడి ఆకాంక్ష అని గట్టిగా వాదించారు.

**నాటి ప్రధానమంత్రి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ మాటల్లో..**

'నాకు జ్ఞాపకం ఉన్నంత వరకు 1920 సంవత్సరం నుండి 1935 వరకు పంతులు గారితో నాకు పరిచయం, సాహచర్యం ఉన్నాయి. ఒకప్పుడు సంపూ ర్ణంగా మేమిద్దరం ఏకీభ వించకపోయినా ఆయన గుణసంపత్తిని నేను ఎప్పుడూ ప్రశంసా భావంతోనే చూసేవాడిన'ని అన్నారు. ఈనాటి రాజకీయ నాయకులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.

ఇందిరాగాంధీ మాటల్లో..


ప్రకాశం మరణించినప్పుడు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆయన విశిష్టతను ఇలా ప్రశంసించారు: 'స్వాతంత్ర్య జ్యోతిని సాహసంతో వెలిగించిన దేశభక్తుల్లో అగ్రశ్రేణికి చెందిన వారు ప్రకాశంగారు. ముందువెనుకలు చూడని ధైర్యం, దాతృత్వం వలన ఆయన ఒక పురాణ పురు షులయ్యారు. ఆయన ఉత్తేజం వల్లనే వందలాది అనుయాయులు దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ జనకుడే కాదు, ఆయన భారత జాతీయోద్యమ నాయక శ్రేణిలో అగ్రశ్రేణికి చెందిన నాయకుడు'.

**"ఆంధ్రకేసరి" టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదినోత్సవం సందర్భంగా వారి దివ్యస్మృతికి సజలనయనాలతో సహృదయ నివాళులు...**



పోతుగంటి వెంకట రమణ

# చట్టం జనం చుట్టంగా మాత్రమే ఉండాలి




చట్టం ఆ సమాజ విశాల హితాన్ని మాత్రమే కోరాలి. ప్రజా ప్రభుత్వాలు మాత్రమే అలాంటి చట్టాలను రూపొందిస్తాయి. అలాంటి చట్టాలను మాత్రమే జనం ఆమోదిస్తారు, గౌరవిస్తారు, అనుసరిస్తారు. వాటిని నిర్మించిన రాజ్య వ్యవస్థలు జనం మెప్పును పొందుతాయి. అవి ప్రజా ప్రభుత్వాలుగా చరిత్రలో గౌరవనీయ స్థానం పొందుతాయి. అలా కాకుండా..జనం మాకు ఓట్లు వేసి గెలిపించి గద్దెల్లో కూర్చో బెట్టారు కాబట్టి ఎలాంటి చట్టమైనా రూపొందిస్తామంటే కుదరదు. వాటిని ప్రశ్నించే అధికారం, హక్కులు ఎవరికీ లేవు అనే ధోరణి ప్రజాస్వామ్యంలో చెల్లుబాటు కాదు.పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థల శైలి అది ఎంత మాత్రం కాదు. అది రాజరిక, నిరంకుశ రాజ్య వ్యవస్థలు మాత్రమే అనుసరించే ధోరణి. సొంత రాజకీయ ప్రయోజనాలు, తమ ఆశ్రిత మిత్రులు, అతి కొద్ది మంది పెద్దల మేలును మాత్రమే కాంక్షించే చట్టాలను నిర్మిస్తే, నిర్మించే ప్రయత్నాలను చేస్తే ప్రతిపక్షం, పౌర సమాజం చూస్తూ ఊరుకోదు. వాటిని తప్పకుండా అడ్డుకుంటుంది.పౌర సమాజం ప్రతిఘటిస్తుంది. జనం తిరగబడతారు. ఎన్నికల్లో జనం తమకు అధికారం ఇచ్చారు కాబట్టి ఎలాంటి చట్టమైనా రూపొందిస్తామని దాన్ని అడ్డుకునే అధికారం ప్రతిపక్షానికి ఎంత మాత్రం లేదనే తీరు ప్రజాతంత్ర వ్యవస్థల్లో చెల్లుబాటు కాదు. అధికార పక్షం చేసే తప్పుడు పనులను అడ్డుకునే బాధ్యతలను ప్రతిపక్షాలకు జనమే అప్పగించారనేది సర్కారీ పెద్దలు తెలుసుకోవాలి. తమకు గద్దెలను అప్పగించిన జనమే ఇతర కొన్ని పార్టీలకు కూడా ఓట్లు వేసి వాటిని ప్రతిపక్షంలో కూర్చో బెట్టారు. గద్దెల్లో కూర్చున్న పెద్దలు చేసే తప్పులను అడ్డుకోమనే బాధ్యతలను ప్రతిపక్షానికి అప్పగించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ద్వారా సమకూరేది తిరుగులేని ఎంతమాత్రం అధికారం కాదు. అది చాలా పరిమితమైన అధికారం మాత్రమే. నిజానికి అది అధికారం కాదు, ప్రజాస్వామిక సామాజిక బాధ్యత మాత్రమే. జనం మమ్మల్ని ఎన్నుకున్నారు కాబట్టి అది మారుస్తాము, ఇది మారుస్తాము, రాజ్యాంగాన్ని తీసి పారేస్తా%శీ% దాని స్థానంలో మను ధర్మం ప్రవేశ పెడతామని, అంతా మా ఇష్టం అనే తీరు రాచరిక వ్యవస్థల్లో చెల్లుబాటు అవుతుందే గాని పార్లమెంటరీ డెమాక్రసీలో మాత్రం కుదరదు. సర్కారు ఏమి చేస్తున్నది ?ప్రతిపక్షం చేస్తున్నదేమిటి? రాజ్యాంగ వ్యవస్థల పని తీరేమిటి? జ్యూడీషియరీ ప్రవర్తన ఎలా ఉన్నది? నాల్గవ స్తంభంగా పిలవబడే మీడియా తన బాధ్యతను ఎలా నిర్వర్తిస్తున్నదనేది జనం చూస్తూనే ఉంటారు. అన్ని సామాజిక రాజ్యాంగ వ్యవస్థలను పౌర సమాజం, జనం నిత్యం చూస్తూనే, గమనిస్తూనే ఉంటాయి. భారత ప్రజాస్వామ్యంలోని లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషియరీ అనే మూడు రాజ్యాంగ వ్యవస్థలు రాజ్యాంగం నిర్దేశించిన పరిధిలో మాత్రమే పని చేయాలి. ప్రజల అవసరాలు, ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని ఎప్పటికప్పుడు సవరించుకుంటూ వ్యవస్థ గమనం ఉండేలా అన్ని వ్యవస్థలూ నడుచుకోవాలి. రాజ్యాంగ వ్యవస్థల పని తీరును మీడియా కాపలా కుక్కలా అనుక్షణం గమనిస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలి. ప్రజల భావ వ్యక్తి స్వేచ్ఛ ద్వారా మీడియాకు రాజ్యాంగం అప్పగించిన బాధ్యత అది. ప్రజలు తెలివి తక్కువ వాళ్లు అమాయకులు కారు. ప్రజలు, పౌర సమాజం అన్నీ గమనిస్తూనే ఉంటాయి. వారి, వాటి ఓపిక, సహనాలు కొంత ఎక్కువే. కానీ వాటికి హద్దులు, పరిమితులు ఉంటాయి. వ్యవస్థలు తమ పరిమితులు, హద్దులు దాటిన నాడు ఈ అధికారాలు, గద్దెలు నిలవవు, కొనసాగవు. ప్రజల ఆగ్రహంలో ఏదైనా, ఎవరైనా కొట్టుకు పోతుంది. అలాంటి ఉదాహరణలు చరిత్రలో చాలా ఉన్నాయి. ఇది రాచరికం కాదు. గద్దెల్లో ఉన్నవారైనా, ప్రతిపక్షంలో ఉన్న వారైనా ప్రభువులు కారు, కాబోరు. మూడు రాజ్యాంగ వ్యవస్థలు, మీడియా సహా అన్నీ, అందరూ ఓట్లు వేసిన జనానికి కేవలం సేవకులు మాత్రమే. వ్యవస్థకు అసలైన యజమానులు, రాజులు ప్రజలు మాత్రమే.




# "సత్యమేవ జయతే..?"




ఎంత గొప్ప సూక్తి. ఈ సూక్తి నిజరూపు దాల్చితే ఎంతో బావుంటుంది కదా.కాని అది ఒక ఆశ కాదు కాదు అత్యాశగానే మిగిలిపోతుందేమో అనే బాధ కలిగించే పరిణామాలను చూస్తున్నాం.చరిత్రలో సత్యం ఓడిపోయిన సందర్భాలే అధికం. అనేక మార్లు అది ఓడిపోయింది. కాదు కాదు దాన్ని ఓడించారు.అయినా సత్యం గెలుపొందాలని మనం కోరుకుంటూనే ఉంటాం. అది అత్యాశ ఏమీ కాదు. అన్యాయమైనది కూడా కాదు కదా. కానీ పరిస్థితులు అందుకు అనుకూలంగా లేవు అనేదే మాత్రం ఇక్కడ అప్రియమైన సత్యం. పూర్వంసత్తెకాలం అనేది ఒకటి ఉండేదని మన పెద్దలు చెబుతుంటారు కదా.అది ఉండేదో, లేదో, నిజమో, కల్పనో, ఊహనో, తెలియదు.కాని, సత్యం జయించాలని అణచివేత, పీడనలకు అతీతంగా మనుషులంతా ప్రశాంతంగా సుఖజీవనం సాగించాలని,ప్రకృతి వనరులన్నీ మొత్తం సమాజం సమంగా అనుభవించాలని కోరుకోవడం అన్యాయమైన కోరిక అయితే కాదు గదా. కానీ ఆ పరిస్థితులు లేవు. బాధాకరమైనదైనా అదే నగ్నసత్యం.మొత్తం ప్రపంచానికి తెలిసిన నగ్న సత్యం ఒకటి అసత్యమని "న్యాయ" నిర్ణయం జరిగిపోవడం దానికి బాధ్యులైన వారి ప్రమేయం, పాత్ర ఏమీ లేవని, వారు అమాయకులని నిర్ధారణలు జరిగిపోయిన,జరిగిపోతున్న "సత్తెకాలం"లో మనం జీవిస్తుండడమే అతి పెద్ద విషాదకర సన్నివేశం.ఇలాంటి వ్యవస్థలోఅంటే సత్యమేవ జయతే అదే సత్యం జయిస్తుందని,జయించాలని ఆశించడం, కోరుకోవడం అత్యాశే అని అనిపిస్తున్నది. "సత్యమేవ జయతే" అనే ఈ సూక్తి ఉపనిషత్తులలోని ఒక శ్లోక భాగం.స్వతంత్ర సమర కాలంలో మదన్ మోహన్ మాలవీయ అనే ప్రముఖ యోధుడు దీన్ని ఒక బలమైన ప్రచార ఆయుధంగా విస్తృతంగా ప్రచారంలోకి తీసుకు వచ్చారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా భారతీయులను ఈ సూక్తి బాగానే సంఘటితం చేసింది. కానీ "మార్కెట్ ప్రపంచం"లో ఇండియా కూడా భాగంగా మారిపోవడంతో భారత సమాజంలో వస్తువులకు మాత్రమే విలువ లభిస్తున్నది.సత్యం తప్పకుండా విజయం సాధిస్తుంది అనే ఈ సూక్తికి విలువ లేకుండా పోయింది.

**గందె గోవర్ధన్**

# చైనా, భారత్‌పై కోపం.. అమెరికాలోని విదేశీయులపై ట్రంప్ కొరడా?

అవకాశం దొరకగానే.. తనకు వ్యతిరేకంగా పనిచేసిన వారు, ప్రత్యర్థులు అందరిపైనా పగతీర్చుకోవడం యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అలవాటు. తన విధానాలను ప్రశ్నించిన మాజీ భద్రత సలహాదారు ఇంట్లో సోదాలు చేయించడం, తన మిత్రుడు జైర్ బొల్సనారోపై కేసులు పెట్టారని బ్రెజిల్‌పై అదనపు సుంకాలు వేయడం ఇవన్నీ చూస్తే ట్రంప్ మనస్తత్వం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. తను అరిస్తే తలవంచుకుపోవాలి తప్ప, ఎదురు తిరిగే ప్రయత్నమే ఎవరూ చేయకూడదనుకునే వ్యక్తి ట్రంప్ అని ఎంతోమంది అంటున్నారు. అలాంటి వ్యక్తికి చిన్న అవకాశం వస్తే చాలు.. తన ప్రత్యర్థులపై పగ తీర్చుకోవడానికి. ఫ్లోరిడాలో జరిగిన ట్రక్ యాక్సిడెంట్ అలాంటిదే. ముగ్గురు మరణించిన ఈ ప్రమాదానికి.. హర్జిందర్ సింగ్ అనే భారత సంతతి పంజాబీ కుర్రాడు కారణం. అతను 2018లో యూఎస్‌కు అక్రమంగా వచ్చాడని, కాలిఫోర్నియాలో లైసెన్స్ సంపాదించాడని ఆ తర్వాత తెలిసింది. ఇది కారణంగా చూపిస్తున్న యూఎస్ సర్కారు ట్రక్ డ్రైవర్లకు కొత్తగా లైసెన్సులు ఇవ్వబోమని ప్రకటించింది. ముఖ్యంగా విదేశీ ట్రక్ డ్రైవర్లకు లెసెన్సులు ఇవ్వడం జరగదని తెలిపింది. అంతలోనే యూఎస్‌లో ఉంటున్న 5.5 కోట్ల మంది విదేశీయుల వీసాలను కూడా పరిశీలించాలని ట్రంప్ సర్కారు నిర్ణయించింది. టూరిస్టులు, స్టూడెంట్లు, వర్కర్లు, బిజినెస్ ట్రావెలర్లు.. ఇలా ఏ కారణంతో అయినా సరే యూఎస్‌కు వచ్చిన విదేశీయులను గుర్తించి, వీసా రద్దు చేసేందుకు ఆస్కారం ఉండే ఎలాంటి చర్యలైనా వీరు చేశారా? అని దర్యాప్తు చేసుందుకు అమెరికా ప్రభుత్వం సిద్ధమైంది. తమ దేశ భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని యూఎస్ చెప్తున్నప్పటికీ.. ఈ డెసిషన్ వెనుక రాజకీయ కారణాలు లేవని చెప్పడం అతిశయోక్తే అవుతుందనేది నిపుణుల వాదన. ఎందుకంటే.. యూఎస్‌లో అత్యధికంగా ఉండే విదేశీ జనాభా చైనా, భారత్‌కు చెందిన వారే. ఈ రెండు దేశాల్లో చైనా అంటే యూఎస్‌కు ఎప్పటి నుంచో పడదు. ఇక భారత్‌తో ఇటీవలి కాలంలో సంబంధాలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా రష్యా చమురు కొంటున్నందుకు ట్రంప్ అదనపు సుంకాలు వేస్తే.. భారత్ బెదరకుండా రష్యాతో బంధాలను మరింత బలోపేతం చేసుకోవడం మొదలుపెట్టింది. ఇది ట్రంప్‌కు ఏమాత్రం నచ్చలేదని ఆ దేశ ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలు చూస్తేనే తెలుస్తోంది. అదే సమయంలో యూఎస్ నుంచి భారీగా సోయాబీన్స్ దిగుమతి చేసుకునే చైనా కూడా.. బ్రెజిల్ నుంచి ఎక్కువగా దిగుమతులు చేసుకోవాలని డిసైడ్ అయింది. దీంతో ఈ రెండు దేశాలను నేరుగా ఏమీ చేయలేక.. ఇలా యూఎస్‌లో ఉంటున్న ఆ దేశ ప్రజలపై అక్కసు వెళ్లగక్కేందుకు ట్రంప్ తయారైనట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. నిజంగా ఫ్లోరిడా రోడ్డు ప్రమాదం వల్లనే ఈ నిర్ణయం తీసుకుంటే.. ట్రక్ డ్రైవర్లందరికీ మరోసారి లైసెన్సు టెస్టులు పెడితే సరిపోతుంది. ఇప్పటికే అక్రమంగా యూఎస్‌లో ఉంటున్న వారిపై కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్ సర్కారుకు.. లైసెన్స్ విధానాన్ని కఠినతరం చేయడం అంత కష్టమేమీ కాదు. కానీ సడెన్‌గా దేశంలోని సుమారు 5.5 కోట్ల వీసాదారులను టార్గెట్ చేయడం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది.



# ఆ 3 కండీషన్స్ ఒప్పుకుంటేనే శాంతి చర్చలు: పుతిన్!

రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం చేసేందుకు ట్రంప్ శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. కానీ ఇప్పటి వరకు సాధ్యపడలేదు. అలాస్కా వేదికగా పుతిన్‌తో ట్రంప్ చర్చలు జరిపారు. అనంతరం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, యూరోపియన్ నేతలను వైట్‌హౌస్‌కు పిలిపించి చర్చలు జరిపారు. కానీ చర్చలు మాత్రం ఎటూ తెగడం లేదు. ఓ వైపు శాంతి చర్చలు జరుగుతుండగానే.. ఇంకోవైపు ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ దాడులకు తెగబడింది. దీంతో ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదురుతుందా? లేదా? అన్నది సందిగ్ధం నెలకొంది. అయితే పుతిన్ కొత్త ప్రాతిపాదనలు పెట్టినట్లుగా రాయిటర్స్ పేర్కొంది. తూర్పు డాన్బాస్ ప్రాంతాన్ని పూర్తిగా విడిచిపెట్టాలని.. అలాగే నాటోలో చేరే ప్రయత్నాన్ని విరమించాలని.. ఇక పాశ్చాత్య దళాలు దేశంలోకి ప్రవేశించకుండా నిరోధించాలని పుతిన్ పట్టుబడుతున్నట్లుగా రాయిటర్స్ నివేదించింది. ఈ మూడు పాయింట్ల దగ్గరే చర్చలు ముందుకు వెళ్లడం లేదని తెలుస్తోంది. ఇంకోవైపు ట్రంప్‌పై యూరోపియన్ దేశాలు భీకరమైన ఒత్తిడి తెస్తున్నాయి. ఉక్రెయిన్‌కు భద్రతా హామీ ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నాయి. ఇలా ఇరు వర్గాల ఒత్తిడితో ట్రంప్ తీవ్రంగా సతమతం అవుతున్నారు. ఎటు పంచాయితీ తెగడం లేదు. ఇదిలా ఉంటే జెలెన్స్కీతో చర్చలకు పుతిన్ అంగీకరించడం లేదని వార్తలు వినిపిస్తున్నాయి. గత నాలుగేళ్ల నుంచి ఉక్రెయిన్–రష్యా మధ్య యుద్ధం సాగుతోంది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి శాంతి ఒప్పందం కుదిర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నంలో రష్యాపై ఒత్తిడి పెంచేందుకు భారత్‌పై భారీగా సుంకాలు కూడా పెంచేశారు. రష్యా దగ్గర భారత్ చమురు కొనుగోలు చేయడంతోనే శాంతి ఒప్పందానికి రావడం లేదని లేనిపోని ఆరోపణలు ఆమెరికా చేస్తోంది. ఇటీవల అలాస్కా వేదికగా పుతిన్‌తో 3 గంటల పాటు చర్చలు జరిపారు. ఏ మాత్రం ప్రయోజనం లభించలేదు. అయితే రష్యా చేసిన మూడు డిమాండ్లు అంగీకరించేందుకు ఉక్రెయిన్ సిద్ధంగా లేదని తెలుస్తోంది. డాన్బాస్ ప్రాంతాన్ని అప్పగించేందుకు ఏ మాత్రం సిద్ధంగా లేదని సమాచారం.

# సూర్య.. ప్రకాశిస్తాడా?..
# కెప్టెన్‌గా, సారథిగా సత్తాచాటాల్సిందే

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ కఠిన పరీక్షను ఎదుర్కోబోతున్నాడు. ఆసియా కప్‌లో భారత జట్టును విజేతగా నిలపడం అతని ముందు ఇప్పుడున్న సవాల్. టీ20 కెప్టెన్‌గా అతన్ని తప్పిస్తారన్న ప్రచారం నేపథ్యంలో ఆసియా కప్ అతనికి చాలా కీలకం కానుంది. ప్రస్తుతం టెస్టుల్లో గిల్, వన్డేల్లో రోహిత్, టీ20ల్లో సూర్య కెప్టెన్లుగా ఉన్నారు. ఇటీవల టెస్టు పగ్గాలు అందుకున్న శుభ్‌మన్ గిల్‌కు ఇంగ్లాండ్ టూరులో సారథిగా మంచి మార్కులే పడ్డాయి. దీంతో అతన్ని భవిష్యత్తులో మూడు ఫార్మాట్లకు కెప్టెన్‌గా నియమించే ఆలోచనలో ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఆసియా కప్‌కు వైస్ కెప్టెన్‌గా గిల్‌ను నియమించడం అందులో భాగమేనని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఆసియా కప్ గెలిస్తే సూర్యకుమార్‌ను తప్పించడం అంత సులభం కాదు. కాబట్టి, ఆసియా కప్‌లో సూర్య సారథిగా, ప్లేయర్‌గా తనదైన ముద్ర వేయాల్సిందే. అప్పుడే వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ వరకు కెప్టెన్‌గా కొనసాగే అవకాశాలు ఉంటాయి. గతేడాది టీ20 వరల్డ్ కప్ విజయం అనంతరం రోహిత్ టీ20లకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. దీంతో రోహిత్ స్థానంలో సూర్య టీ20 పగ్గాలు చేపట్టాడు. పొట్టి ప్రపంచకప్‌కు ముందు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా టీ20 జట్టును నడిపించాడు. అతన్ని పక్కనపెట్టి మరి సూర్యకు బాధ్యతలు ఇచ్చారు. అప్పటి నుంచి కెప్టెన్‌గా సూర్య తనదైన ముద్రవేశాడు. జట్టును అద్భుతంగానే నడిపిస్తున్నాడు. అందులో ఎలాంటి సందేహాలు లేవు. శ్రీలంకతో టీ20 సిరీస్ కెప్టెన్‌గా సూర్యకు తొలి సిరీస్. తొలి సిరీస్‌లోనే సారథిగా ఆకట్టుకున్నాడు. సూర్య నేతృత్వంలో భారత జట్టు 3-0తో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. ఆ తర్వాత కూడా సూర్య జట్టు వరుస విజయాలతో దూసుకెళ్లింది. బంగ్లాదేశ్‌పై 3-0తో సిరీస్ విజయం సాధించడంతోపాటు సౌతాఫ్రికాపై 3-1తో, ఇంగ్లాండ్‌పై 4-1తో సిరీస్‌లు గెలుచుకుంది. కెప్టెన్‌గా సూర్య విన్నింగ్ పర్సంటేజ్ 78.26. అతని



నాయకత్వంలో భారత జట్టు 22 మ్యాచ్‌లు ఆడితే 18 విజయాలు నమోదు చేసింది. కేవలం నాలుగింట మాత్రమే ఓడింది. ఇంతటి ఘనమైన రికార్డు కలిగిన కెప్టెన్‌పై వేటు వేయడం అంత ఈజీగా ఉండకపోవచ్చు. టీ20 కెప్టెన్‌గా సూర్యకు మంచి రికార్డే ఉన్నప్పటికీ కెప్టెన్ అయ్యాక ప్లేయర్‌గా మాత్రం ఆకట్టుకోలేదు. 15 మ్యాచ్‌ల్లో 258 రన్సే చేశాడు. సగటు 18.42గా ఉండటం ఆందోళన కలిగించే విషయం.

అది సూర్యకు ప్రతికూలాంశంగా మారొచ్చు. మరోవైపు, టీ20లకు, టెస్టులకు వీడ్కోలు పలికి వన్డేలలో మాత్రం కొనసాగుతున్న రోహిత్ శర్మ ఎంతో కాలం అంతర్జాతీయ క్రికెట్ ఆడలేడనేది వాస్తవం. కాబట్టి, అతను ఎప్పుడైనా రిటైర్మెంట్ ఇవ్వొచ్చు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీసే చివరిదంటూ కూడా వార్తలు వస్తున్నాయి. అతను తప్పుకున్న వెంటనే గిల్‌కు వన్డే పగ్గాలు దక్కొచ్చు. ఆ తర్వాత మూడు ఫార్మాట్లకు ఒకే కెప్టెన్ అన్న కారణం చూపి సూర్యపై కూడా వేటు వేయొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఆసియా కప్‌లో సూర్య కెప్టెన్‌గా, ప్లేయర్‌గా నిరూపించుకుంటే అతన్ని తప్పించడం అంత తేలికగా ఉండదని కూడా చెబుతున్నారు.

# ఏసియన్ షూటింగ్‌లో ఎలవెనిల్‌కు స్వర్ణం..
# టీమ్ ఈవెంట్‌లోనూ మెడల్

కజకస్థాన్‌లో జరుగుతున్న ఏసియన్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత షూటర్లు అదరగొడుతున్నారు. శుక్రవారం మహిళా షూటర్ ఎలవెనిల్ వలరివన్ రెండు పతకాలతో మెరిసింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ సాధించింది. ఫైనల్‌లో ఆమె 253.6 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచింది. అలాగే, ఈ ప్రదర్శనతో కొత్త ఏసియన్ రికార్డు కూడా నెలకొల్పింది. ఇక, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో మెహులి ఘోష్, అనన్యలతో కలిసి ఎలవెనిల్ కాంస్య పతకం సాధించింది. భారత త్రయం 1,891 స్కోరుతో మూడో స్థానంలో నిలిచింది. చైనా(1902), సౌత్ కొరియా(1897.5) జట్లు స్వర్ణ, రజత పతకాలు గెలిచాయి. మరోవైపు, స్కీట్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో అభయ్ సింగ్-గణేమత్ జోడీ కాంస్య పతకం సాధించింది. బ్రాంజ్ మెడల్ మ్యాచ్‌లో అభయ్ జంట 39-37తేడాతో కువైట్‌కు చెందిన అబ్దుల్లా-అఫ్రాహ్ జోడీని ఓడించింది. అలాగే, జూనియర్ షూటర్లు కూడా తమ జోరును కొనసాగిస్తున్నారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ జూనియర్ ఈవెంట్‌లో శాంభవి, హృద్య శ్రీ, ఇషాలతో కూడిన భారత జట్టు 1,896.2 స్కోరుతో బంగారు పతకం సాధించింది. అలాగే, కొత్త వరల్డ్ రికార్డును



కూడా సృష్టించింది. స్కీట్ మిక్స్‌డ్ జూనియర్ ఈవెంట్‌లో హర్మెహర్ సింగ్-యశస్వి రాథోర్ జోడీ కూడా గోల్డ్ మెడల్ గెలిచింది. ఫైనల్‌లో భారత జంట 39-36 తేడాతో కజకస్థాన్ షూటర్లపై విజయం సాధించింది. టోర్నీలో భారత్ పతకాల సంఖ్య 31కు చేరింది. మెడల్స్ టేబుల్‌లో భారతే అగ్రస్థానంలో కొనసాగుతోంది.

# సంచలన నిర్ణయం తీసుకున్న హైదరాబాద్ స్పిన్నర్




భారత మహిళా స్పిన్నర్, హైదరాబాద్‌కు చెందిన గౌహెర్ సుల్తానా సంచలన నిర్ణయం తీసుకుంది. అన్ని రకాల క్రికెట్ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించింది. 'చాలా ఏళ్లు భారత జెర్సీని ధరించాను. నా క్రికెటింగ్ జర్నీలో అత్యంత ఎమోషనల్ నోట్ రాయడానికి సమయం ఆసన్నమైంది. జ్ఞాపకాలతో నిండిన హృదయంతో, కృతజ్ఞతతో కూడిన కళ్లతో ఆటకు సంబంధించిన అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నా.'అని సుల్తానా తన వీడ్కోలు ప్రకటన చేసింది. అత్యున్నత స్థాయిలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం తన జీవితంలో చాలా గొప్ప గౌరవమని తెలిపింది. కాగా, 2008లో భారత్ తరపున అంతర్జాతీయ అరంగేట్రం చేసిన సుల్తానా 50 వన్డేలు, 37 టీ20లు ఆడింది. మొత్తం 95 వికెట్లు తీసింది. ఆమె చివరిసారిగా 2014లో భారత్‌కు ఆడింది. సుల్తానా తన కెరీర్‌లో రెండు వన్డే వరల్డ్ కప్‌లు(2009, 2013), మూడు టీ20 వరల్డ్ కప్‌లు ఆడింది. దేశవాళీలో ఆమె హైదరాబాద్, పుదుచ్చేరి, రైల్వేస్, బెంగాల్‌కు ఆడింది. 2024,2025 సీజన్లలో ఆమె ఉమెన్స ప్రీమియర్ లీగ్‌లో యూపీ వారియర్స్‌కు ప్రాతినిధ్యం వహించింది.

# మహిళల ప్రపంచకప్ షెడ్యూల్‌లో మార్పులు..
# బెంగళూరులో జరిగే మ్యాచ్‌లు అక్కడికి షిఫ్ట్




త్వరలో ప్రారంభం కానున్న మహిళల వరల్డ్ కప్‌కు సంబంధించిన షెడ్యూల్‌లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. రివైజ్డ్ షెడ్యూల్‌ను ఐసీసీ శుక్రవారం ప్రకటించింది. వేదికగా బెంగళూరు స్థానంలో నవీ ముంబైని ఎంపిక చేసింది. ఎం.చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్‌లను నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియానికి తరలించింది. దీంతో పలు మ్యాచ్‌ల వేదికలు చేంజ్ అయ్యాయి. ఈ ప్రపంచకప్‌కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న విషయం తెలిసిందే. భారత్‌లో ఎంపికైన నాలుగు వేదికల్లో బెంగళూరు ఒకటి. అయితే, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవాల్లో భాగంగా ఎం.చిన్నస్వామి స్టేడియం వద్ద భారీ తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. కర్ణాటక ప్రభుత్వం నియమించిన కమిషన్ ఎం.చిన్నస్వామి స్టేడియం పెద్ద మ్యాచ్‌లకు సురక్షితం కాదని నివేదిక అందజేసింది. ఈ క్రమంలో కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ బెంగళూరులో మహిళల ప్రపంచకప్ మ్యాచ్‌లను నిర్వహించడానికి కర్ణాటక ప్రభుత్వం నుంచి అనుమతి సాధించలేకపోయింది. దీంతో బెంగళూరు స్థానంలో ఐసీసీ నవీ ముంబైని వేదికగా ఎంచుకుంది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం వరల్డ్ కప్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనుంది. సెప్టెంబర్ 30న భారత్, శ్రీలంక జట్ల మధ్య ఓపెనింగ్ మ్యాచ్ బెంగళూరు వేదికగా జరగాల్సి ఉండగా ఆ మ్యాచ్ ఇప్పుడు గువహతిలో జరగనుంది. అక్టోబర్ 3న జరిగే ఇంగ్లాండ్, సౌతాఫ్రికా మ్యాచ్‌ను కూడా గువహతికి తరలించారు. దీంతో అక్టోబర్ 20న శ్రీలంక, బంగ్లాదేశ్ మ్యాచ్‌తోపాటు అక్టోబర్ 23న భారత్, న్యూజిలాండ్ మ్యాచ్ నవీ ముంబైకి తరలించారు. భారత్, బంగ్లాదేశ్ మ్యాచ్ కూడా అక్టోబర్ 26న నవీ ముంబైలో జరగనుంది. అలాగే, అక్టోబర్ 30న రెండో సెమీస్ కూడా అక్కడే నిర్వహించనున్నారు. మరోవైపు, వైజాగ్‌లో అక్టోబర్ 10న జరగాల్సిన న్యూజిలాండ్, బంగ్లా మ్యాచ్‌కు గువహతి వేదిక అవ్వగా.. గువహతి వేదికగా అక్టోబర్ 26న జరిగే ఇంగ్లాండ్, న్యూజిలాండ్ మ్యాచ్‌ను వైజాగ్‌కు షిఫ్ట్ చేశారు.

## మళ్లీ అందుబాటులోకి వచ్చిన టిక్‌టాక్.. ప్రభుత్వం స్పష్టత




దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం గతంలో వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ టిక్‌టాక్ సహా ఇతర చైనీస్ యాప్‌లపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. అయితే, ఐదేళ్ల తర్వాత వీటిలో టిక్‌టాక్, అలీ ఎక్స్‌ప్రెస్ వంటి ప్లాట్‌ఫామ్‌లు తిరిగి అందుబాటులోకి రావడం సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. కొంతమంది యూజర్లు ఇటీవల కొన్ని చైనా ఆధారిత ప్లాట్‌ఫామ్‌లను యాక్సెస్ చేశామని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అయితే, వాటి వెబ్‌సైట్‌లు పనిచేస్తున్నప్పటికీ యాప్స్ ఇప్పటికీ గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ యాప్ స్టోర్‌లో అందుబాటులో లేవని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వ వర్గాలను సంప్రదించగా, 2020లో ఐటీ చట్టంలోని సెక్షన్ 69ఏ కింద తొలగించిన వాటిని కేంద్రం అన్‌బ్లాక్ చేయలేదని సీనియర్ అధికారి ఒకరు స్పష్టం చేశారు. డేటా భద్రత, గోప్యత విషయంలో ఆందోళనలను పేర్కొంటూ టిక్‌టాక్, అలీ ఎక్స్‌ప్రెస్‌తో పాటు అనేక ఇతర చైనీస్ యాప్‌లను 2020, జూన్‌లో భారత ప్రభుత్వం నిషేధం విధించింది. ఆ సమయంలో ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఈ యాప్‌లు భారత సార్వభౌమాధికారం, సమగ్రతకు, దేశ రక్షణ, భద్రత విషయంలో పక్షపాతం చూపుతున్నాయని పేర్కొంది. అంతేకాకుండా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి భారత్-చైనా మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది.

## వాట్సాప్‌లో కొత్త ఫీచర్.. త్వరలో వాయిస్ మెయిల్ పంపే సదుపాయం

ప్రముఖ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్ కాలింగ్ విషయంలో ఇబ్బందులను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దానికోసం కొత్త ఫీచర్‌ను పరీక్షిస్తున్నట్టు సమాచారం. ఎవరైనా వాట్సాప్ కాల్ చేసినప్పుడు అటువైపు నుంచి సమాధానం రాకపోతే తక్షణ వాయిస్ మెసేజ్ పంపే ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు వాట్సాప్ చర్యలు ప్రారంభించింది. ఇప్పటికే ఇది ఆండ్రాయిడ్ లేటెస్ట్ బీటా వెర్షన్ 2.25.23.21 వాడుతున్న కొంతమంది యూజర్లకు ఇది అందుబాటులో ఉంది. ప్రముఖ టెక్ న్యూస్ పోర్టల్ డబ్ల్యూఏబీటాఇన్ఫో ప్రకారం, ఏదైనా కాల్ అటెండ్ చేయలేకపోతే కాల్స్ స్క్రీన్ కింద భాగంలో రికార్డ్ వాయిస్ మెసేజ్ ఆప్షన్ వస్తుంది. దానిపై ట్యాప్ చేయగానే యూజర్లు తమ వాయిస్ మెసేజ్ రికార్డు చేసి పంపించే వీలుంటుంది. తిరిగి పదేపదే కాల్స్ చేసే పనిలేకుండా తక్షణం మెసేజ్ పంపించేందుకు ఇది సులభమైన మార్గంగా ఉండనుంది. ఇప్పటికే చాట్ విండోలో వాయిస్ నోట్స్ పంప్పే ఫీచర్ ఉన్నప్పటికీ, కొత్త ఫీచర్ తక్షణం ఏదైనా ముఖ్యమైన మెసేజ్ పంపించాల్సి ఉన్న సమయంలో రిమైండర్‌లా పనిచేస్తుందని వాట్సాప్ చెబుతోంది. దీనివల్ల యూజర్లు మిస్డ్ కాల్, వాయిస్ మెసేజ్ రెండూ చూడగలిగేలా ఈ ఫీచర్ ఉంటుంది.

# జీఎస్టీలో రెండు శ్లాబులకు ఆమోదం తెలిపిన మంత్రుల బృందం




చాలా కాలంగా ఎదురుచూస్తున్న వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సంస్కరణలకు కీలక ముందడుగు పడింది. జీఎస్టీ రేటు హేతుబద్ధీకరణలో భాగంగా కేంద్రం ప్రతిపాదినైన రెండు శ్లాబులకు మంత్రుల బృందం (జీఓఎం) అంగీకరించింది. 12, 28 శాతం శ్లాబులను రద్దు చేసి, 5, 18 శాతం శ్లాబులను కొనసాగించడానికి జీఓఎం ఆమోదం తెలిపింది. ఈ మేరకు బీహార్ ఉప ముఖ్యమంత్రి, రేట్ల హేతుబద్ధీకరణ కన్వీనర్ సామ్రాట్ చౌదరీ చెప్పారు. అలాగే, కేంద్రం ప్రతిపాదించిన వాటిలో పొగాకు, ఆల్కహాల్ వంటి సిన్ గూడ్స్‌ను, లగ్జరీ వస్తువులను 40 శాతం పన్ను పరిధిలోకి తీసుకురావడం కూడా ఉందని జీఓఎం పేర్కొంది. దీంతో, గతంలో 12 శాతం పన్ను పరిధిలో ఉన్న 99 శాతం వస్తువులు ఇప్పుడు 5 శాతం శ్లాబ్ కిందకు మారుతాయి. అదేవిధంగా, 28 శాతం శ్లాబ్ కింద ఉన్న దాదాపు 90 శాతం వస్తువులు 18 శాతానికి చేరుతాయి. అయితే, కొత్త జీఎస్టీ శ్లాబుల కారణంగా కేంద్రం, రాష్ట్రాలకు జరిగే ఆదాయ నష్టం గురించి కేంద్రం ప్రస్తావించలేదని జీఓఎం వెల్లడించింది. కొత్త జీఎస్టీతో రోజువారీ వస్తువులపై పన్ను రేటును తగ్గించడం ద్వారా ఇంటి ఖర్చులు, రైతులు, మధ్యతరగతికి ఉపశమనం కలిగించవచ్చని కేంద్రం తెలిపింది. మందులు, ప్రాసెస్ చేసిన ఆహారం, దుస్తులు, పాదరక్షలు, అనేక గృహోపకరణాలు 5 శాతం శ్లాబుకు మారే అవకాశం ఉంది. పెద్ద గృహోపకరణాలు, టెలివిజన్లు, ఇతర మన్నికైన వస్తువులు ఇదివరకు ఉన్న 28 శాతం నుంచి 18 శాతం రేటు కిందకు వస్తాయి, ఇది మధ్యతరగతికి భారీ ఉపశమనమని కేంద్రం పేర్కొంది.

# 2030 నాటికి బీఎఫ్ఎస్ఐ రంగంలో 2.50 లక్షల శాశ్వత ఉద్యోగాలు




దేశంలో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్(బీఎఫ్ఎస్ఐ) రంగం బలమైన వృద్ధిని సాధిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే ఈ రంగంలో నియామకాలు 8.7 శాతం మేర పెరిగాయి. 2030 నాటికి ఇది 10 శాతం వృద్ధికి చేరుకుంటుందని అంచనా. ప్రముఖ హెచ్ఆర్ సొల్యూషన్స్ అడెకో ఇండియా తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, వచ్చే ఐదేళ్ల కాలంలో బీఎఫ్ఎస్ఐ రంగం దాదాపు 2.50 లక్షల శాశ్వత ఉద్యోగాలను సృష్టించగలదు. ప్రధానంగా టైర్-2, టైర్-3 నగరాల్లో బీఎఫ్ఎస్ఐ రంగానికి డిమాండ్ వేగంగా పుంజుకుంటోంది, ఈ ఏడాదిలో ఇప్పటికే నియామకాల్లో 25 శాతానికి పైగా చిన్న పట్టణాల నుంచి జరుగుతున్నాయి. 2025 ప్రథమార్థంలో నియామక కార్యకలాపాలలో 27 శా శాతానికి పైగా పెరుగుదల కనిపించింది, ఇది గతేడాదితో పోలిస్తే, ఫ్రంట్‌లైన్, డిజిటల్, నిర్వహణ విభాగాల్లో అధిక నియామకాలు జరిగాయని నివేదిక అభిప్రాయపడింది. స్థానిక భాషపై పట్టు, క్షేత్ర స్థాయిలో అనుభవం ఉన్న అభ్యర్థులకు ఎక్కువ ప్రాధాన్యత కనిపిస్తోంది. వీరికి షార్ట్‌లిస్ట్ చేసే అవకాశం 2.5 రెట్లు ఎక్కువగా ఉంది. అంతేకాకుండా 10-15 శాతం అధిక చెల్లింపులు కూడా పొందవచ్చని నివేదిక వివరించింది. బ్యాంకింగ్ రంగం సేల్స్, రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్, డిజిటల్ ప్రోడక్ట్ మేనేజర్లు, క్రెడిట్ రిస్క్ విశ్లేషకులకు ఎక్కువ అవకాశాలు కల్పిస్తోంది. ఫైనాన్షియల్ కంపెనీలు ఫైనాన్షియల్ ప్లానర్స్, ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్, డిజిటల్ అండర్ రైటర్లు, క్లెయిమ్ ఆటోమేషన్ నిపుణుల కోసం ఎక్కువగా అన్వేషిస్తున్నాయి. ఇన్సూరెన్స్ రంగంలో డిజిటల్ అండర్ రైటర్లు, ఏఐ-ఆధారిత క్లెయిమ్ స్పెషలిస్ట్‌లు, ఫ్రాండ్ డిటెక్ట్ అనలిస్టులు, డిజిటల్ అప్రైజర్‌లతో పాటు అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో మైక్రో ఇన్సూరెన్స్ ఏజెంట్లు, ఫీల్డ్ సేల్స్ ఉద్యోగాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నదని నివేదిక పేర్కొంది.

## స్కామ్ అకౌంట్లను గుర్తించడానికి బ్యాంకుల్లో ఏఐ ఆధారిత వ్యవస్థ




ఆన్‌లైన్ మోసాలు, మనీలాండరింగ్‌ను అరికట్టడానికి అన్ని బ్యాంకులలో ఖాతాలలో కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత ధృవీకరణను తప్పనిసరి చేయాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) నిర్ణయించింది. ఈ మేరకు ఆర్‌బీఐ త్వరలో మార్గదర్శకాలను జారీ చేయనుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మొదట స్కామ్ ఖాతాలను గుర్తించి వాటిని బ్లాక్ చేయడానికి ఆర్‌బీఐ ఓ బ్యాంకులో ఏఐ- ఆధారిత వ్యవస్థను ఉపయోగించి పైలట్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సమయంలో సదరు ప్రభుత్వ రంగ బ్యాంకులో మాత్రమే 13 లక్షల ఖాతాలను గుర్తించి బ్లాక్ చేశారు. మార్గదర్శకాలు అమల్లోకి వచ్చిన తర్వాత, ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులతో సహా అన్ని బ్యాంకులు మ్యూల్ ఖాతాలను గుర్తించి బ్లాక్ చేయాల్సి ఉంటుంది. తద్వారా ఏ రకమైన అక్రమ బదిలీనైనా అరికట్టవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సైబర్ మోసగాళ్లు సామాన్యులను లక్ష్యంగా చేసుకోకుండా ఉండటానికి ఈ వ్యవస్థ ఎలాంటి టూ-వే లావాదేవీనైనా గుర్తించగలదని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అంతేకాకుండా బ్యాంకింగ్ లైసెన్స్‌లు, వాటి పునరుద్ధరణ దీని పరిధిలోకి వస్తాయని తెలుస్తోంది. ఈ నిబంధనలను పాటించేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా భారీ ప్రచారాన్ని కూడా నిర్వహించాలని భావిస్తున్నట్టు సమాచారం.

## రియల్-మనీ గేమింగ్ వ్యాపారం మూసేస్తున్న డ్రీమ్11

నగదు చెల్లింపులతో ఆన్‌లైన్ గేమింగ్ నిర్వహణను నిషేధించే కీలక బిల్లును తాజాగా కేంద్రం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఈ రంగంలో ఉన్న అనేక కంపెనీలు భారీ నష్టాలకు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో దేశంలోనే అతిపెద్ద ఫాంటసీ స్పోర్ట్స్ గేమింగ్ ప్లాట్‌ఫామ్ అయిన డ్రీమ్11 తన రియల్-మనీ గేమింగ్ వ్యాపారాన్ని మూసేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే కంపెనీ దీనికి సంబంధించి ఉద్యోగులకు మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చినట్టు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. కేంద్రం తెచ్చిన 'ది ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు, 2025' కేవలం ఈ-స్పోర్ట్స్, సోషల్ గేమింగ్‌కు మాత్రమే అనుమతిస్తుంది. ఒకవేళ ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి ఫాంటసీ స్పోర్ట్స్, పోకర్, రమ్మీతో సహా నగదు ఆధారిత ఆన్‌లైన్ గేమ్‌లను నిర్వహిస్తే మూడేళ్ల జైలు శిక్ష, రూ. కోటి జరిమానా తప్పదు. దీంతో ఈ రకమైన గేమ్స్ నిర్వహణ చట్టబద్ధంగా కుదరదని డ్రీమ్ స్పోర్ట్స్ సీఈఓ హర్ష్ జైన్ ఫుల్-టైమ్, కాంట్రాక్టు ఉద్యోగులకు చెప్పారు. ఈ ఏడాది ప్రారంభంలో భారత్‌కు కార్యకలాపాలను తరలించిన డ్రీమ్11 కంపెనీకి ఇది పెద్ద దెబ్బ కానుంది. ఎందుకంటే, కంపెనీకి వచ్చే ఆదాయంలో 90 శాతం కంటే ఎక్కువ రియల్-మనీ గేమింగ్ ద్వారానే వస్తోంది. 2023-24లో కంపెనీ వీటి ద్వారానే రూ. 9,600 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. అయితే, ఇందులో ఎక్కువ భాగం క్రికెట్ వరల్డ్ కప్ భాగస్వామ్యం ద్వారా వచ్చింది.

# సినిమా..

## మెగా 157లో చిరంజీవి పాత్ర పేరు చెప్పిన అనిల్ రావిపూడి



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి. వీటిలో ఒకటి మెగా 157. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ జెట్ స్పీడ్‌లో కొనసాగుతోంది. సెకండ్ షెడ్యూల్ పూర్తయ్యే దశలో ఉంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. ఇందులో చిరంజీవి పాత్ర పేరేంటో చెప్పేశాడు అనిల్ రావిపూడి. ఈ చిత్రంలో శంకర వరప్రసాద్‌గా చిరంజీవి కనిపిస్తారని ఓ టెలివిజన్ షోలో క్లారిటీ ఇచ్చాడు అనిల్ రావిపూడి. దీంతో మరి అనిల్ రావిపూడి శంకర వరప్రసాద్‌గా చిరంజీవి క్యారెక్టరైజేషన్‌ను ఎలా డిజైన్ చేశాడోనని మూవీ లవర్స్, అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష్ణు ప్రసాద్ హోం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని ప్లాన్ చేస్తుండగా.. విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. చిరంజీవి బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో నటిస్తోన్న విశ్వంభర షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే కాన్సెప్ట్ పోస్టర్ విడుదల చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది. సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాలో త్రిష ఫీమే లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## ఎన్టీఆర్ క్రేజ్ పనిచేయలేదా?.. బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డ 'వార్2' వసూళ్లు!





బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి నటించిన భారీ యాక్షన్ చిత్రం 'వార్ 2' బాక్సాఫీస్ వద్ద అంచనాలను అందుకోవడంలో తడబడుతోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమాకు మిశ్రమ స్పందన రావడంతో కలెక్షన్లపై ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. తొలి ఐదు రోజుల్లో ఈ చిత్రం దేశవ్యాప్తంగా అన్ని భాషల్లో కలిపి రూ. 183.25 కోట్లు మాత్రమే వసూలు చేసి, ట్రేడ్ వర్గాలను నిరాశపరిచింది. ప్రముఖ ట్రేడ్ వెబ్‌సైట్ సాక్‌నిల్క్ అందించిన సమాచారం ప్రకారం ఈ సినిమా సోమవారం అన్ని భాషల్లో కేవలం రూ. 8.50 కోట్లు మాత్రమే రాబట్టింది. ఆదివారం రూ. 32.15 కోట్లు వసూలు చేసిన చిత్రం ఒక్క రోజు వ్యవధిలోనే ఇంత భారీగా పడిపోవడం గమనార్హం. సినిమాకు మొదట్లో తెలుగు వెర్షన్ నుంచి మంచి వసూళ్లు వచ్చినప్పటికీ, వారాంతానికి వచ్చేసరికి తెలుగు రాష్ట్రాల్లో కలెక్షన్లు గణనీయంగా తగ్గినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ సినిమా విడుదల రోజున హిందీలో రూ. 44.5 కోట్లు సాధించగా, శనివారం నాటికి అది రూ. 26 కోట్లకు పడిపోయింది.

రూ. 400 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రంతో ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టాడు. అయితే, ఈ సినిమాకు రజనీకాంత్ నటించిన 'కూలీ' నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. అంతేకాకుండా వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లోనే ఇది 'అత్యంత బలహీనమైన చిత్రం' అంటూ సోషల్ మీడియాలో కొందరు విమర్శిస్తుండటం కూడా వసూళ్లపై ప్రభావం చూపుతున్నట్లు తెలుస్తోంది.

ఈ ఏడాది హిందీలో విక్కీ కౌశల్ 'ఛావా' తర్వాత రెండో అతిపెద్ద ఓపెనర్‌గా నిలిచినప్పటికీ, 'వార్ 2' ఆ జోరును కొనసాగించలేకపోయింది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో కియారా అద్వానీ కీలక పాత్రలో నటించారు. యశ్‌రాజ్ ఫిలింస్ నిర్మించిన ఈ చిత్రం 2019లో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'వార్'కు సీక్వెల్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

## నిర్మాతలు లేకపోతే బ్రతికేది ఎలా..?




హైదరాబాద్, : ప్రస్తుతం ఇండియన్ సినిమా రేంజ్ మారిపోయింది. లో బడ్జెట్ లో సినిమాలను చేసి సూపర్ సక్సెస్ గా నిలపాలనే ఆలోచన అయితే చేయడం లేదు. ఏ స్టార్ హీరోని తీసుకున్న వందల కోట్లలో రెమ్యూనరేషన్ తీసుకుంటున్నారు. అలాగే సినిమా బడ్జెట్ కూడా భారీగా పెరిగిపోయింది. తద్వారా ప్రేక్షకుడి మీద టికెట్ రూపంలో అదనపు భారం వేసి భారీ లాభాలను ఆర్జించాలని ప్రొడ్యూసర్లు భావిస్తున్నప్పటికి అది ఎంత మాత్రం సెట్ అవ్వడం లేదు. ఇక దానికి అనుగుణంగా ప్రేక్షకులు కూడా థియేటర్ కి రావడం తగ్గించారు. ముఖ్యంగా ఒక సినిమాకి బ్లాక్ బస్టర్ టాక్ వస్తే తప్ప వాళ్ళు థియేటర్ కి వచ్చి సినిమాని చూడడం లేదు. అది కూడా ఫ్యామిలీతో రావాలంటే చాలా ఇబ్బంది పడిపోతున్నారు. దీనివల్ల ప్రొడ్యూసర్లకి విపరీతమైన నష్టాలైతే వస్తున్నాయి. మరి ఈ నష్టాలకు కారణం ఎవరు ఈ నష్టాలను పూడ్చేది ఎవరు? నిజానికి ఒక సినిమా సక్సెస్ అయితే థియేట్రికల్ రైట్స్ రూపంలో గానీ, సాటిలైట్ రైట్స్ లో గాని, ఓటిటి ప్లాట్ఫామ్స్ ద్వారా గాని ప్రొడ్యూసర్లు కొంతవరకు లాభాలను సంపాదిస్తారు. కానీ సినిమాలు ఫ్లాప్ అయితే మాత్రం ప్రొడ్యూసర్లకి వందల కోట్లలో నష్టాలు వచ్చి పడుతున్నాయి. మరి దీనికి కారణం ఏంటి ఒక సినిమా ఫ్లాప్ అవ్వడానికి ముఖ్య కారణం ఎవరు అనీ ధోరణిలోనే ఇప్పుడు చాలా రకాల చర్చలైతే జరుగుతున్నాయి. నిజానికి దర్శకుడు ఒక సినిమాని ప్రాణం పెట్టి తీసినప్పుడే ఆ సినిమా సూపర్ సక్సెస్ ని సాధిస్తుంది?లేకపోతే మాత్రం ఎవరు ఎలాంటి నటనను కనబరిచిన కూడా ఆ సినిమా సక్సెస్ అయితే సాధించదు. కాబట్టి సినిమా ఫెయిల్యూర్ కి మూల కారణం దర్శకుడవుతాడు. ఆ సినిమా సక్సెస్ కి అతనే కారణం అవుతాడు, అలాగే ఫెయిల్యూర్ వచ్చినప్పుడు కూడా తనే బాధ్యత వహించాల్సి ఉంటుంది? అందువల్ల మంచి కథలతో సినిమాలను చేసి సూపర్ సక్సెస్ ని సాధిస్తే బాగుంటుంది.అంతే తప్ప నాసిరకం కథలతో సినిమాలను చేసి ప్రొడ్యూసర్లకు విపరీతమైన నష్టాలను తెచ్చి పెడితే వాళ్లు వాటిని రికవరీ చేసుకోలేక అమ్ముకోవాల్సిన పరిస్థితి అయితే ఏర్పడవచ్చు? ఇక ప్రస్తుతం ప్రొడ్యూసర్ నాగ వంశీ పరిస్థితి కూడా అలాగే తయారైంది. కింగ్డమ్ సినిమాతో 60 కోట్ల నష్టాన్ని చవిచూసిన ఆయన 'వార్ 2' సినిమాని తెలుగులో రిలీజ్ చేసి దాదాపు 50 కోట్ల నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మొత్తానికైతే 100 కోట్లకి పైన నష్టం వచ్చిందిఇక తన బ్యానర్ నుంచి రాబోయే సినిమాలతో సూపర్ సక్సెస్ ని సాధించి ఆ నష్టాన్ని భర్తీ చేసుకోవాలనే ప్రయత్నం చేస్తున్నప్పటికి అది ఎంతవరకు సక్సెస్ అవుతోంది అనేది చెప్పలేని పరిస్థితి కాబట్టి ప్రొడక్షన్ ఖర్చులను తగ్గించి హీరోల రెమ్యూనరేషన్ ను తగ్గించి టికెట్ రేట్ తగ్గించినప్పుడే ప్రేక్షకులు థియేటర్ కి వస్తారు. అలాంటి రోజులు వచ్చినప్పుడే ప్రొడ్యూసర్లు నష్టాల బాట నుంచి లాభాల బాట పడతారని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు?

## సోషల్ మీడియాపై ఐశ్వర్య రాయ్ ఆసక్తికర వ్యాఖ్యలు!



ప్రముఖ నటి ఐశ్వర్య రాయ్ సోషల్ మీడియా వినియోగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత సమాజంలో సామాజిక మాధ్యమాల ప్రభావం మితిమీరిపోతోందని, గుర్తింపు కోసం దానిపై ఆధారపడటం సరైన పద్ధతి కాదని ఆమె హితవు పలికారు. ప్రజలు ఆత్మవిశ్వాసం కోసం సోషల్ మీడియా వైపు చూడటం తనను ఆందోళనకు గురిచేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఐశ్వర్య మాట్లాడుతూ, "సోషల్ మీడియాలో వచ్చే లైకులు, కామెంట్లు, షేర్ల ఆధారంగా మన విలువను అంచనా వేసుకోకూడదు. నిజమైన గుర్తింపు మనలోనే ఉంటుంది తప్ప, ఆన్‌లైన్ వేదికల్లో వెతికితే దొరకదు. సామాజిక మాధ్యమాలు, సమాజం నుంచి వచ్చే ఒత్తిడి రెండూ ఒకటే. ఆత్మగౌరవం కోసం అక్కడ వెతకడం వృథా ప్రయాస" అని స్పష్టం చేశారు. ఒక తల్లిగా ఈ ధోరణి తనను తీవ్రంగా కలవరపెడుతోందని ఐశ్వర్య తన ఆవేదనను పంచుకున్నారు. "ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాకు బానిసలుగా మారుతున్నారు. ఈ వ్యసనం నుంచి బయటపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని ఆమె పేర్కొన్నారు. ఐశ్వర్య చేసిన ఈ వ్యాఖ్యలను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

## 30కి పైగా సినిమాలతో రాని క్రేజ్ .. 'కూలీ'తో వచ్చిందే!



సరైన సినిమా .. సరైన పాత్ర పడితే, అందరూ ఆ ఆర్టిస్ట్ గురించి మాట్లాడుకోవడానికి ఎంతో సమయం పట్టదని చెప్పచ్చు. సినిమా ఆర్టిస్టులంతా అలాంటి ఒక సమయం కోసం ఎంతకాలమైనా వెయిట్ చేస్తూ ఉంటారు. అలాంటి ఒక సమయం ఇప్పుడు 'కూలీ' సినిమాతో 'రచిత రామ్' తలుపు తట్టిందనే చెప్పాలి. ఎందుకంటే ఈ సినిమా చూసిన వాళ్లంతా ఆమె గురించే మాట్లాడుకుంటున్నారు. అలా అని చెప్పి ఆమె ఈ సినిమాలో చేసింది కీలకమైన రోల్ కాదు .. చాలా చిన్న రోల్. రచిత రామ్ 2013లోనే 'బుల్బుల్' అనే సినిమాతో హీరోయిన్ గా కన్నడ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆమె అక్కడి స్టార్ హీరోలతో వరుస సినిమాలు చేస్తూ వెళుతోంది. చిరంజీవి మాజీ అల్లుడు కల్యాణ్ దేవ్ జోడీగా 'సూపర్ మచ్చి'తో తెలుగు తెరకి కూడా పరిచయమైంది. అయితే ఆసినిమా ఫ్లాప్ కావడం వలన ఆమెను గురించి ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. అలా తన కెరియర్ లో ఇంతవరకూ ఆమె 30సినిమాలకు పైగా చేసింది. కానీ 'కూలీ' సినిమా ఆమెను గురించి అందరూ మాట్లాడుకు నేలా చేసింది. ఈ సినిమాలో ఆమె సౌబిన్ షాహిర్ సరసన కనిపిస్తుం ది. సైమన్ కొడుకుని వలలో వేసుకునే పాత్రలో నటించింది. నెగెటివ్ షేడ్స్ కలిగిన ఈ పాత్రలో ఆమె నటన అదుర్స్ అనిపించే స్థాయిలో ఉంటుంది. తెరపై కనిపించేది కొంతసేపే అయినా, ఆమె ప్రేక్షకులను ప్రభావితం చేయగలిగింది. ఈ సినిమా చూసిన తరువాత ఆమెను గురించి సెర్చ్ చేసినవారు ఎక్కువ. రజనీ..నాగ్ ..ఉపేంద్ర .. ఆమీర్ ఖాన్‌సౌబిన్ షాహిర్ వంటి స్టార్స్ ఉన్న ఈ సినిమాలో, ఆడియన్స్ ను తనవైపు తిప్పుకోవడం అంటే అంత తేలికైన విషయమేం కాదు. అలాంటి ఒక రేర్ ఫీట్ ను రచిత రామ్ సాధించిందని చెప్పచ్చు.



## కమల్ హాసన్ సినిమా ఫెయిల్యూర్ పై శృతిహాసన్ స్పందన

ఒక సినిమా విజయం, అపజయం తన తండ్రి కమల్ హాసన్‌ను ఏమాత్రం ప్రభావితం చేయలేవని హీరోయిన్ శృతి హాసన్ స్పష్టం చేశారు. బాక్సాఫీస్ వద్ద నడిచే 'నంబర్ గేమ్' అనేది ఆయనకు సంబంధించిన విషయం కాదని, అది నవతరం ధనవంతుల సమస్య అని ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం రజనీకాంత్‌తో కలిసి ఆమె నటించిన 'కూలీ' చిత్రం ఘన విజయం సాధించిన నేపథ్యంలో, తాజా ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కమల్ హాసన్, దిగ్గజ దర్శకుడు మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన 'థగ్ లైఫ్' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ఈ నేపథ్యంలో, 'థగ్ లైఫ్' వైఫల్యం మీ నాన్నపై ప్రభావం చూపుతుందా? అని అడిగిన ప్రశ్నకు శృతి హాసన్ తనదైన శైలిలో బదులిచ్చారు. "పదేళ్ల క్రితం ఈ నంబర్ల గురించి ఎవరూ చర్చించేవారు కాదు. సినిమా కోసం అవసరమైతే సొంత డబ్బును కూడా వెచ్చించే తరం నుంచి నాన్నగారు వచ్చారు. కాబట్టి ఇప్పుడు జనాలు వేసే ఈ కలెక్షన్ల లెక్కలు ఆయన్ని ఏమాత్రం కదిలించలేవు" అని ఆమె వివరించారు.అనంతరం, మీపై మీ తండ్రి ప్రభావం ఎంతవరకు ఉంటుందని అడగ్గా, శృతి హాసన్ ఎంతో పరిణతితో సమాధానమిచ్చారు. "అవును, ఆయన ప్రభావం నాపై ఎప్పుడూ ఉంటుంది.
కానీ ఆయన నాలోని వెలుగును కప్పి ఉంచే నీడ కాదు, నా జీవితంలో నీడను సృష్టించే సూర్యుడి లాంటి వారు" అని ఆమె పేర్కొన్నారు. తండ్రి గురించి శృతి హాసన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె తన తండ్రికి అండగా నిలిచిన తీరుపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

Edited, Published & Owned by KACHAM SATYANARAYANA. Printed at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS, #3-63, THANEDHARPALLE, GHANPUR STATION MANDAL, THANEDHARPALLE, WARANGAL, TELANGANA - 506143. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | RNI No: TGTEL/25/A1676, Email: vishwambhara.daily@gmail.com